# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1



సంపుటి : 14 సంచిక : 358 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 15-12-2025 పేజీలు : 12 వెల రూ.3/




# మళ్లీ హస్తానికే..

రెండోవిడత పంచాయతీ పోరులో 2,241 మంది కాంగ్రెస్ మద్దతుదారుల గెలుపు

బీఆర్ఎస్ 1,186, బీజేపీ 268, ఇతరులు 624

నల్లగొండ, కామారెడ్డిలలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

సిద్దిపేట, కరీంనగర్, ఆసిఫాబాద్‌లో బీఆర్ఎస్‌కు ఆధిక్యం

పోటెత్తిన ఓటు..85.86 పోలింగ్

అత్యధికంగా భువనగిరిలో 91.72 శాతం

అత్యల్పంగా నిజామాబాద్‌లో 71.79

హైదరాబాద్:రెండోవిడత పంచాయతీ ఎన్నికల్లోనూ అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. మొదటి విడతలో అత్యధిక స్థానాలు గెలుచుకుని జోష్ మీదున్న ఆపార్టీ.. రెండో విడతలోనూ మెజారిటీ సర్పంచ్ స్థానాలను దక్కించుకుంది. ఆదివారం జరిగిన పోలింగ్‌లో 3,911 సర్పంచ్ స్థానాలకు 12,782 మంది, 29,917 వార్డు స్థానాలకు 71,071 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. 2లో



# ‘ఏ టేల్ ఆఫ్ టూ స్టేట్స్’ పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

ప్రముఖ జర్నలిస్టు ఐ. వెంకట్రావు రాసిన పుస్తకం ‘ఏ టేల్ ఆఫ్ టూ స్టేట్స్’ను విడుదల చేసిన సీఎం చంద్రబాబు తెలుగులో ‘విలీనం – విభజన’ పేరుతో ఎన్. అనురాధ అనువాదం చరిత్ర పరిశోధకులకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగమన్న ముఖ్యమంత్రి ప్రముఖ సీనియర్ జర్నలిస్టు ఐ. వెంకట్రావు రచించిన ‘ఏ టేల్ ఆఫ్ టూ స్టేట్స్’ పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. 2లో




కమిటీలు..నివేదికలు..వేతనాలు సవరించాలంటూ పదేపదే సూచించినా పాలకులకు తలకెక్కటం లేదు. గత బీఆర్ఎస్ పాలకులు, నేటి కాంగ్రెస్ పాలకులూ యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గి కనీస వేతనాల జీవోలను సవరించకుండా జాప్యం చేస్తున్న పరిస్థితి కొట్టొచ్చినట్టు కనపడుతున్నది. యాజమాన్యాలు, పాలకులు ఆడుతున్న ఆటలో కార్మికులే సమిధులవుతున్నారు. యజమానులు లాభాల మీద లాభాలు పోగేసుకుంటూ కరోడ్‌పతులవుతుంటే..చాలీచాలని వేతనాలతో కుటుంబాలు గడవక కార్మికులు అగచాట్లు పడుతున్నారు. వారం రోజులుగా ఆందోళన కొనసాగిస్తున్న హైదరాబాద్ నాచారంలోని షాహి ఎక్స్‌పోర్ట్ ప్రయివేట్ లిమిటెడ్ పరిశ్రమలోని మహిళా కార్మికుల ఆవేదనే దీనికి ప్రత్యక్ష ఉదాహరణ.

హైదరాబాద్:
రాష్ట్రంలో కనీస వేతనాల జీవోను 15 ఏండ్లుగా (చివరిసారిగా ఉమ్మడి రాష్ట్రంలో 2012లో సవరించారు) ప్రభుత్వం సవరించలేదు. ఆ సాకుతో జీతాలు పెంచకుండా యాజమాన్యాలు కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయి. ద షాహి పరిశ్రమ వద్ద ఆందోళన నేపథ్యంలో%ొ%’ఉమ్మడి రాష్ట్రంలో తీసుకొచ్చిన జీవోనే ప్రామాణికంగా తీసుకుని వేతనాలు చెల్లిస్తున్నాం, 2లో

## నారా బ్రహ్మణికి ప్రతిష్ఠాత్మక అవార్డు..

## భర్తగా గర్విస్తున్నానంటూ మంత్రి లోకేశ్ ప్రశంసలు



నారా బ్రహ్మణికి ‘మోస్ట్ పవర్‌ఫుల్ ఉమెన్ ఇన్ బిజినెస్’ అవార్డు

ప్రముఖ మ్యాగజైన్ ‘బిజినెస్ టుడే’ నుంచి ప్రతిష్ఠాత్మక పురస్కారం

హెరిటేజ్ ఫుడ్స్ అభివృద్ధిలో కీలక పాత్రకు గాను ఈ గుర్తింపు

భార్య విజయంపై గర్వంగా ఉందంటూ మంత్రి నారా లోకేశ్ ట్వీట్

ఏపీ మంత్రి నారా లోకేశ్ అర్ధాంగి, హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రహ్మణి అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ప్రముఖ వ్యాపార మ్యాగజైన్ ‘బిజినెస్ టుడే’ ఏటా ప్రకటించే ‘మోస్ట్ పవర్‌ఫుల్ ఉమెన్ ఇన్ బిజినెస్’ పురస్కారం ఆమెను వరించింది. వ్యాపార రంగంలో మహిళల నాయకత్వ పటిమను, సంస్థల అభివృద్ధిలో వారి పాత్రను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేస్తారు. 2లో

## ఇకపై వీబీఎస్ఏ?



న్యూఢిల్లీ : దేశంలోని ఉన్నత విద్య నియంత్రణ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు కేంద్రం సిద్ధమైంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్ బిల్లు–2025 ద్వారా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) సహా పలు నియంత్రణ సంస్థలను రద్దు చేసి, ఒకే ‘గొడుగు సంస్థ’ కిందకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. 2లో

## ప్రముఖ జర్నలిస్టు ఐ. వెంకట్రావు రాసిన పుస్తకం ‘ఏ టేల్ ఆఫ్ టూ స్టేట్స్’ను విడుదల చేసిన సీఎం చంద్రబాబు

## తెలుగులో ‘విలీనం - విభజన’ పేరుతో ఎన్. అనురాధ అనువాదం

**చరిత్ర పరిశోధకులకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగమన్న ముఖ్యమంత్రి**

ప్రముఖ సీనియర్ జర్నలిస్టు ఐ. వెంకట్రావు రచించిన ‘ఏ టేల్ ఆఫ్ టూ స్టేట్స్’ పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ పుస్తకాన్ని ఎన్. అనురాధ ‘విలీనం – విభజన’ పేరుతో తెలుగులోకి అనువదించారు.

ఈ పుస్తకంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విలీనం నుంచి రెండు రాష్ట్రాలుగా విడిపోయే వరకు జరిగిన కీలక పరిణామాలను రచయిత పొందుపరిచారు. రెండు రాష్ట్రాలను పాలించిన 22 మంది ముఖ్యమంత్రుల పాలనా కాలంలోని విశేషాలను ఇందులో సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఈ పుస్తకం చరిత్ర పరిశోధకులకు, భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ప్రశంసించారు.

చారిత్రక అంశాలతో కూడిన ఇలాంటి పుస్తకాలు సమాజానికి ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. పుస్తకాన్ని చక్కగా తెలుగులోకి అనువదించిన అనురాధను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రచయిత వెంకట్రావు, అనువాదకురాలు అనురాధ పాల్గొన్నారు.

## నారా బ్రహ్మణికి ప్రతిష్ఠాత్మక అవార్డు.. భర్తగా గర్విస్తున్నానంటూ మంత్రి లోకేశ్ ప్రశంసలు



**నారా బ్రహ్మణికి ‘మోస్ట్ పవర్‌ఫుల్ ఉమెన్ ఇన్ బిజినెస్’ అవార్డు**
**ప్రముఖ మ్యాగజైన్ ‘బిజినెస్ టుడే’ నుంచి ప్రతిష్ఠాత్మక పురస్కారం**
**హెరిటేజ్ ఫుడ్స్ అభివృద్ధిలో కీలక పాత్రకు గాను ఈ గుర్తింపు**
**భార్య విజయంపై గర్వంగా ఉందంటూ మంత్రి నారా లోకేశ్ ట్వీట్**

ఏపీ మంత్రి నారా లోకేశ్ అర్ధాంగి, హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రహ్మణి అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ప్రముఖ వ్యాపార మ్యాగజైన్ ‘బిజినెస్ టుడే’ ఏటా ప్రకటించే ‘మోస్ట్ పవర్‌ఫుల్ ఉమెన్ ఇన్ బిజినెస్’ పురస్కారం ఆమెను వరించింది. వ్యాపార రంగంలో మహిళల నాయకత్వ పటిమను, సంస్థల అభివృద్ధిలో వారి పాత్రను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేస్తారు. హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ విస్తరణ, బ్రాండ్ విలువను పెంచడం, రైతులతో అనుసంధానం కావడం వంటి అంశాల్లో బ్రహ్మణి తనదైన ముద్ర వేశారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటూ, ఆధునిక సాంకేతికతను జోడిస్తూ సంస్థ పురోగతిలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ కృషికి గుర్తింపుగానే ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు దక్కింది. ఈ విజయంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా తన భార్యను అభినందిస్తూ పోస్ట్ పెట్టారు. “భర్తగా గర్విస్తున్నాను. మాటల కన్నా పనితోనే సమాధానం చెప్పడం, నిశ్శబ్దంగా సంస్థలను నిర్మించడం బ్రాహ్మణి నాయకత్వ పటిమకు నిదర్శనం” అని ఆయన ప్రశంసించారు. కుటుంబ, వ్యాపార బాధ్యతలను సమర్థంగా సమన్వయం చేస్తూ నారా బ్రహ్మణి ఎందరో మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ పురస్కారం ఆమె వ్యక్తిగత విజయమే కాకుండా, హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ ప్రతిష్ఠను మరింత ఇనుమడింపజేసింది.

## మళ్లీ హస్తానికే..

**రెండోవిడత పంచాయతీ పోరులో 2,241 మంది కాంగ్రెస్ మద్దతుదారుల గెలుపు**
**బీఆర్ఎస్ 1,186, బీజేపీ 268, ఇతరులు 624**
**నల్లగొండ, కామారెడ్డిలలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్**
**సిద్దిపేట, కరీంనగర్, ఆసిఫాబాద్‌లో బీఆర్ఎస్‌కు ఆధిక్యం**
**పోటెత్తిన ఓటు..85.86 పోలింగ్**
**అత్యధికంగా భువనగిరిలో 91.72 శాతం**
**అత్యల్పంగా నిజామాబాద్‌లో 71.79**

హైదరాబాద్:

రెండోవిడత పంచాయతీ ఎన్నికల్లోనూ అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. మొదటి విడతలో అత్యధిక స్థానాలు గెలుచుకుని జోష్ మీదున్న ఆపార్టీ.. రెండో విడతలోనూ మెజారిటీ సర్పంచ్ స్థానాలను దక్కించుకుంది. ఆదివారం జరిగిన పోలింగ్‌లో 3,911 సర్పంచ్ స్థానాలకు 12,782 మంది, 29,917 వార్డు స్థానాలకు 71,071 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. తుది వార్తలు అందే సమయానికి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు 2,241 స్థానాల్లో గెలుపొందారు. బీఆర్ఎస్ మద్దతిచ్చిన అభ్యర్థులు 1,186 స్థానాల్లో గెలిచారు. బీజేపీ 268 చోట్ల, ఇతరులు 624 స్థానాల్లో విజయం సాధించారు. నిజామాబాద్, నల్లగొండ, ఖమ్మం, కామారెడ్డి, జగిత్యాల, సంగారెడ్డి, మహబూబాబాద్ జిల్లాల్లో కాంగ్రెస్ సత్తా చాటింది. ఆ పార్టీ బలపర్చిన అభ్యర్థులు గణనీయ సంఖ్యలో గెలుపొందారు. సిద్దిపేట, కుమరంభీం ఆసిఫాబాద్, కరీంనగర్ జిల్లాల్లో బీఆర్ఎస్ ఆధిక్యాన్ని కనబర్చింది.

మెదక్, రంగారెడ్డి, వరంగల్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో ఆ పార్టీ మద్దతు దారులు గట్టి పోటీ ఇచ్చారు. నిర్మల్ జిల్లాలో అనూహ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను వెనక్కి నెట్టి బీజేపీ మద్దతుదారులు మెజార్టీ స్థానాలను దక్కించుకున్నారు. అదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్‌కు బీజేపీ గట్టి పోటీ ఇచ్చింది. జగిత్యాల, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో ఆ పార్టీ అభ్యర్థులు రెండంకెల మార్కును దాటారు. మొదటి రెండు విడతల్లో కాంగ్రెస్ అభ్యర్థులు మెజార్టీ స్థానాలను దక్కించుకోగా, బీఆర్ఎస్ రెండవ స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ గెలిచిన 80 శాతానికి పైగా స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు రెండవ స్థానంలో నిలిచారు. ఆ తర్వాతి స్థానాలను ఇండిపెండెంట్లు 15 శాతం, బీజేపీ 5 శాతంగా నిలిచారు. మొత్తంగా కాంగ్రెస్ పార్టీ 50 శాతం వరకు స్థానాలు దక్కించుకోగా, బీఆర్ఎస్ 25 శాతం, ఇతరులు 25 శాతం స్థానాల్లో పాగా వేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం, మరో మూడేండ్లు గడువున్న నేపథ్యంలో ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్టు తెలుస్తోంది. చివరి విడతలోనూ మొదటి, రెండో విడత ఫలితాలే పునరావృతం అవుతాయని భావిస్తున్నారు.రెండో విడతలో పెరిగిన పోలింగ్

రెండోదశ పంచాయతీ ఎన్నికల్లో పోలింగ్ శాతం స్వల్పంగా పెరిగింది. మొదటి విడతలో 84.28 శాతం నమోదు కాగా, ఈ సారీ 1.58 శాతం పెరిగి 85.86 శాతంగా నమోదైంది. ఈ మేరకు తెలంగాణ ఎన్నికల సంఘం రెండో దశ పోలింగ్ వివరాలను వెల్లడించింది. రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడతలో 193 మండలాల్లోని 3,911 పంచాయతీలు, 71,071 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 91.72 శాతం, ఆ తర్వాత ఖమ్మం జిల్లాలో 91.21, సూర్యపేటలో 89.56, మెదక్‌లో 88.80 శాతం పోలింగ్ నమోదైనట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. అత్యల్పంగా నిజామాబాద్ జిల్లాలో 76.71 శాతం, ఆ తర్వాత జగిత్యాలలో 76.34, భద్రాది కొత్తగూడెంలో 82.65, నిర్మల్‌లో 82.67 శాతం పోలింగ్ నమోదైంది.

ఉదయం ఏడు గంటల నుంచి 9 గంటల వరకు కొంత మందకొడిగా సాగింది. మొదటి రెండు గంటల్లో 22.54 పోలింగ్ నమోదు కాగా, అ తర్వాత 9 నుంచి 11 గంటల వరకు 56.71 శాతం ఓటింగ్ నమోదైంది. 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చివరి వరకు మొత్తం 85.86 శాతానికి చేరుకుంది. ఏకగ్రీవం, నామినేషన్ దాఖలు కాని గ్రామాలను మినహాయిస్తే మొత్తం 54,40,339 మంది ఓటర్లకు గాను 46,70,972 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 22,77,902 మంది పురుషులు (85.71 శాతం), 23,93,010 మంది మహిళలు (86 శాతం), 60 మంది ఇతరులు (41.96 శాతం) ఓటింగ్‌లో పాల్గొన్నారని ఎన్నికల సంఘం తెలిపింది.

# వేతన యాతన !

హైదరాబాద్:

రాష్ట్రంలో కనీస వేతనాల జీవోను 15 ఏండ్లుగా (చివరిసారిగా ఉమ్మడి రాష్ట్రంలో 2012లో సవరించారు) ప్రభుత్వం సవరించలేదు. ఆ సాకుతో జీతాలు పెంచకుండా యాజమాన్యాలు కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయి. షాహి పరిశ్రమ వద్ద ఆందోళన నేపథ్యంలో%ొ%’ఉమ్మడి రాష్ట్రంలో తీసుకొచ్చిన జీవోనే ప్రామాణికంగా తీసుకుని వేతనాలు చెల్లిస్తున్నాం, ఇందులో మా తప్పేం లేదు%ొ%’ అంటూ యాజమాన్యాలు చెబుతున్నాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కార్మికులు అందుకుంటున్న జీతం ఏ పాటిదో కూడా దీన్నిబట్టి విదితమవుతున్నది. ఈ కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు ఎన్నో రెట్లు పెరిగాయి. పిల్లల విద్య, వైద్యం, ఇత్యాది అవసరాలు అదే మోతాదులో పెరిగాయి. కానీ జీతాలు మాత్రం యథాతథంగా ఉన్నాయి. దీంతో కార్మికులు తమ కుటుంబాలను సాకటం కష్టంగా మారింది.

అనివార్యంగా ప్రయివేటు వ్యక్తుల వద్ద అప్పులు చేసి కుటుంబాలను పోషిస్తున్నామంటూ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఒక్క షాహి పరిశ్రమలోని కార్మికుల పరిస్థితే కాదు..రాష్ట్రంలోని 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమల్లోని 1.20 కోట్ల మంది దుస్థితి ఇది. వీరికి కనీస వేతన చట్టం- 1948 ప్రకారం ప్రతి ఐదేండ్లకోసారి వేతనాలను పెంచాలి. ఆ మేరకు కనీస వేతన జీవోలను సవరించాలి. కానీ 2006-2012 మధ్య ఉమ్మడి రాష్ట్రంలో సంబంధిత జీవోను సవరించటం గమనార్హం. ఆ తర్వాత సవరణ సంగతినే పాలకులు మర్చిపోయారు. దీంతో గత 15 ఏండ్లుగా యాజమాన్యాలకు రూ.వేల కోట్లు మిగిలే విధంగా ప్రభుత్వాలే దోహదపడ్డాయి. ప్రస్తుత ధరల ప్రకారం రూ.26 వేల కనీస వేతనాన్ని నిర్ణయించకపోవటంతో కార్మికులు విపరీతమైన శ్రమ దోపిడీకి గురవుతున్నారని పలువురు ట్రేడ్ యూనియన్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.

శ్రామిక మహిళలంటే ఇంత చులకనా? : ఎస్వీ రమ, శ్రామిక మహిళా సమన్వయ కమిటి కన్వీనర్

‘ప్రభుత్వానికి శ్రామిక మహిళలంటే ఇంత చులకన ఎందుకు? షాహి కంపెనీలో పని చేస్తున్న వారు గొంతెమ్మ కోర్కెలు కోరటం లేదు. చేసిన పనికి తగిన వేతనం అడుగుతున్నారు. వారం రోజులుగా చలిలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్మిక శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. యాజమాన్యం మొండిగా మాట్లాడుతున్నది. ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. వారికి వేతనాలు పెంచాలి. సమ్మె విరమింపజేయాలి%ొ%’

తక్షణం జోక్యం చేసుకోవాలి : ఎస్ బాలరాజు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

‘షాహి పరిశ్రమ కార్మికులు చేపట్టిన ఆందోళన న్యాయమైంది. వారు రూ.11 వేలతో ఎలా బతుకుతారు? ప్రభుత్వం ఆలోచించాలి. తక్షణం జోక్యం చేసుకోవాలి. కార్మిక శాఖ తక్షణం వారికి జీతాలు పెంచేలా చర్యలు తీసుకోవాలి.. ఆ మేరకు యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలి%ొ%’

ఎలా బతుకుతారు? ఎస్ఎల్ పద్మ టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

‘చాలీచాలని వేతనాలతో కార్మికులు ఎలా బతుకుతారు? ఎమ్మెల్యేలు, ఎంపీల వేతనం పెరుగుతున్నప్పుడు కార్మికులకు మాత్రం ఎందుకు జీతాలు పెరగకూడదు. ఆ మేరకు జీవోలను ఎందుకు సవరించకూడదు. తక్షణమే వాటిని సవరించి, న్యాయం చేయాలి%ొ%’

వేతనాలు పెంచాలి : ఎం శ్రీనివాస్ ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

‘షాహి కంపెనీ కార్మికులకు వేతనాలు పెంచాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా వారు జీవించాలంటే..కనీసంగా రూ.26 వేలు పెంచాలి. వారిపై వేధింపులు, పని ప్రదేశాల్లో తగిన సౌకర్యాలు కల్పించాలి. ఏండ్ల తరబడి పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా యాజమాన్యం వారి శ్రమను దోచుకుంటుంది. ఇప్పుడు కడుపుకాలి వారు ఆందోళనకు దిగారు. వారి డిమాండ్ మేరకు వేతనాలు పెంచాలికనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి‘రాష్ట్రంలో కనీస వేతన జీవోలను ఇన్నేండ్ల నుంచి సవరించకపోవటం దారుణం. ఇది యజమానులకు కొమ్ముకాయటమే. ఈ విషయంలో షాహి పరిశ్రమ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారు. రూ. 11 వేల వేతనంతో వారు ఎట్లా బతుకుతారు? పాలకులకు, యాజమాన్యానికి ఆ మాత్రం సోయిలేదా? ఆ వేతనంతో వాళ్లను బతికి చూపమనండి? కార్మికులంటే అంత అలుసా? వారిది న్యాయమైన డిమాండ్. పెరుగుతున్న ధరల ప్రకారం వారికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి. ఆ మేరకు జీవోలను సవరించాలి%ొ%’ - పాలడుగు భాస్కర్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

## ఇకపై వీబీఎస్ఏ?



న్యూఢిల్లీ : దేశంలోని ఉన్నత విద్య నియంత్రణ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు కేంద్రం సిద్ధమైంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్ బిల్లు-2025 ద్వారా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) సహా పలు నియంత్రణ సంస్థలను రద్దు చేసి, ఒకే ‘గొడుగు సంస్థ’ కిందకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ బిల్లు ద్వారా 12 మంది సభ్యులతో కూడిన వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్ (వీబీఎస్ఏ) అనే అత్యున్నత కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. దీని కింద నియంత్రణ (వినిమయన్), అక్రిడిటేషన్ (గుణవత్త), ప్రమాణాలు (మానక్) అనే మూడు వేర్వేరు కౌన్సిళ్లు పని చేస్తాయి. ఈ మూడు కౌన్సిళ్లు ఒక్కోటి గరిష్టంగా 14 మంది సభ్యులతో పని చేయనున్నది. ఈ బిల్లు అమల్లోకి వస్తే ఇప్పటి వరకు ఉన్న యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ), టెక్నికల్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (ఏఐసీటీఈ), టీచర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్(ఎన్‌సీటీఈ) వంటి సంస్థల బాధ్యతలు వీబీఎస్ఏ అనే ఈ కొత్త వ్యవస్థలో విలీనం అవుతాయి.

ఇక యూజీసీకి ఉన్న నిధుల (గ్రాంట్లు) పంపిణీ అధికారం ప్రభుత్వం చేతికి వెళ్లనున్నది. ఆ బాధ్యతను నేరుగా విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది. అయితే ఆ యంత్రాంగం ఎలా పని చేస్తుందో బిల్లులో స్పష్టత లేదు. కేంద్ర, రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, కాలేజీలు, సాంకేతిక, ఉపాధ్యాయ శిక్షణ సంస్థలు, జాతీయ ప్రాధాన్యత గల సంస్థలు, ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఎమినెన్స్ వంటి సంస్థలు ఈ చట్టం కిందకు వస్తాయి. మెడిసిన్, లా, డెంటిస్ట్రీ వంటి వృత్తి విద్యా కోర్సులు మినహాయింపులో ఉన్నాయి. అలాగే విదేశీ విశ్వవిద్యాలయాలు భారత్‌లో క్యాంపస్‌లు పెట్టేందుకు ప్రమాణాలు నిర్ణయించే అధికారం, భారత విశ్వవిద్యాలయాలు విదేశాల్లో క్యాంపస్‌లు ఏర్పాటు చేయడానికి అనుమతులు ఈ కొత్త నియంత్రణ మండలికి ఉంటాయి.

విద్యా స్వతంత్రత, ఫెడరలిజంపై సందేహాలు

2018లో తీసుకొచ్చిన హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (హెచ్‌ఈసీఐ) బిల్లు లాగే తాజా బిల్లు పైనా విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ బిల్లు.. చట్టంగా మారితే కేంద్రానికి ఎక్కువ అధికారాలుంటాయనీ, రాష్ట్రాల పాత్ర పరిమితమవుతుందనీ, అకడమిక్ స్వతంత్రతకు ముప్పు ఉంటుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. విద్యా స్వతంత్రత, ఫెడరలిజం, రాష్ట్రాల పాత్రపై సందేహాలూ పెంచుతోంది. కాబట్టి ఈ బిల్లుపై విస్తృత చర్చ అవసరమని నిపుణులు, విశ్లేషకులు చెప్తున్నారు.

## శ్రీ కొత్తూరు సుబ్బరాయునిలో ఆదివారం విశేష పూజలు.



-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.

పాణ్యం. ఎస్.కొత్తూరు. పల్లె వెలుగు. డిసెంబర్ 14:పాణ్యం మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజలు, గందం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో, పంచామృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో యం.రామక్రిష్ణ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆదివారం మరియు మంగళవారాల లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.

## లక్ష్మాపురంలో మినరల్ వాటర్ ప్లాంట్ కు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి భూమి పూజ.



పల్లె వెలుగు నందికొట్కూర్.

నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామంలో ఆదివారం సాయంత్రం టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి మినరల్ వాటర్ ఫ్లాంట్ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ నిధులు రూ. 5 లక్షలతో మినరల్ వాటర్ ఫ్లాంట్ నిర్మించి గ్రామ ప్రజలు తాగేందుకు శుద్ధి చేసిన మంచి నీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ సుజాత, టీడీపీ నాయకులు సురేష్ రెడ్డి, శరత్ గౌడ్, బలరాం, జయరామిరెడ్డి, బసవ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ మైనార్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆల్ మేవా ఏపీ) వార్షిక సదస్సు మరియు నంద్యాల జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఘనంగా జరిగాయి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోని స్థానిక నేషనల్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాలలో రాష్ట్ర అధ్యక్షుడు ఇంజనీర్ సయ్యద్ ఇమ్రాన్ పాషా అధ్యక్షతన ఆల్ మైనార్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆల్ మేవా ఏపీ) యొక్క వార్షిక నంద్యాల జిల్లా కార్యవర్గ సమావేశం మరియు జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఈరోజు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు, సిరివెళ్ల, చాగలమర్రి, ఆళ్లగడ్డ, డోన్ డివిజన్ల నుండి వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న మైనారిటీ ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సమావేశానికి ఆల్ మేవా వ్యవస్థాపక అధ్యక్షులు ఇంజనీర్ సయ్యద్ హుస్సేన్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎస్ఎండి. అబులైస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.అంజద్ పాషా, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎండి. సలీం, రాష్ట్ర గౌరవ సలహాదారు రోషనలి, అబ్దుల్ సమద్ కర్నూలు ప్రధాన కార్యదర్శి ఎస్ ఎండి.రియాజ్ బాషా, ఆత్మకూరు అధ్యక్షులు మొహమ్మద్ ఆలం, సిరివెళ్ల అధ్యక్షులు రబ్బాని, జాఫర్ ముఖ్య అతిథులుగా హాజరై, మైనారిటీ ఉద్యోగుల సమస్యలు మరియు వారి శ్రేయస్సు గురించి చర్చించారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ ఎన్నికలు



సజావుగా జరిగి, కొత్త నాయకత్వం ఏకగ్రీవంగా ఎన్నికైంది.

జిల్లా అధ్యక్షులుగా ఎస్ఎండి ఫరూక్, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ గౌస్, కోశాధికారిగా గాజుల మహమ్మద్ ఖాసిం, వర్కింగ్ ప్రెసిడెంట్ గా షోయబుజమా తదితరులు ఎన్నికయ్యారు.

ఈ కార్యక్రమంలో ఆల్ మేవా అసోసియేషన్ ప్రభుత్వానికి కింది డిమాండ్లను సమర్పించింది:

1.రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 1,20,000 మంది ఇన్-సర్వీస్ టీచర్లకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు కల్పించాలి.

2.రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగస్తులు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను రాజ్యాంగాన్ని అనుసరిస్తూ, సమాన పనికి సమాన వేతనం నియమాన్ని దృష్టిలో పెట్టుకొని రెగ్యులర్ చేయాలి. 3.రాష్ట్రవ్యాప్తంగా వివిధ



గ్రామసచివాలయా ల్లో పనిచేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్లకు ప్రమోషన్ ఛానల్ కల్పించాలి.

4.రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠశాలల్లో, కళాశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, అధ్యాపకులు ఈ హెచ్ ఎస్ సౌకర్యాన్ని కల్పిస్తూ, వారి వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలి.

5.నంద్యాలలో ప్రధాన మంత్రి జన్ వికాస్ కార్యక్రమం (పిఎమ్‌జెవికె) కింద సద్భావన భవనం నిర్మించాలి. ఈ డిమాండ్లు మైనారిటీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి మరియు వారి శ్రేయస్సును మెరుగుపరచడానికి అవసరమైనవిగా అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ డిమాండ్లను పరిగణనలోకి తీసుకొని త్వరగా అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు మోమిన్ సైపుల్ల, నబి రసూల్, మహమ్మద్ రఫీ, షఫీ ఉల్లా, మీర్జా బేగ్, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద వ్యక్తుల ఇళ్లలో సోదాలు..

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక :

నంద్యాల జిల్లా గడివేముల మండలం పెసరవాయి గ్రామ ప్రజల రక్షణ వారి భద్రతకు భరోసా కల్పించేందుకు మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ గారి ఆదేశాలమేరకు సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సూచనలతో నంద్యాల సబ్ డివిజన్ గడివేముల పోలీస్ స్టేషన్ అధికారులు వారి సిబ్బంది పెసరవాయి గ్రామం లో నేటి తెల్లవారుజామున కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ ఆపరేషన్ లో సరైన ధ్రువపత్రాలు లేని 6మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గడివేముల ఎస్సై సి సి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ నేరాలను ముందస్తుగా అరికట్టి ప్రజల రక్షణ వారి భద్రతకు పోలీసులు ఉన్నారనే భరోసా కల్పించడం మాత్రమే కాకుండా ప్రతి ప్రాంతంలో పోలీసుల సాహిత్యం సుస్పష్టంగా కనిపించేలా



చర్యలు తీసుకోవడం ద్వారా అసాంఘిక చట్ట వ్యతిరేక అను నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని గ్రామంలో మద్యం దుకాణాలు, మత్తు పదార్థాలు అనుమానిత వ్యక్తుల ఇళ్లలో తనిఖీ నిర్వహించడం జరిగింది, గ్రామంలోకిఅనుమానాస్పద వ్యక్తులు మరియు నేర చరిత్ర గలవారి ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగిందని, రౌడీషీటర్లకు నేరచరిత్ర గల వారికి అక్కడే కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. సైబర్ క్రైమ్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, %జ.జ% కెమెరాల ప్రాధాన్యత మొదలగు వాటిపై






అవగాహన కల్పించరు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## బొమ్మల బ్రహ్మకు చిత్రాంజలి

నంద్యాల . డిసెంబర్ 14. (పల్లె వెలుగు ):

నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారులు కళారత్న చింతలపల్లె కోటేష్ ప్రసిద్ధ చిత్రకారులు, దర్శకులు పద్మశ్రీ బాపు జయంతిని పురస్కరించుకొని ఏ 3 డ్రాయింగ్ చార్టు మీద వాటర్ కలర్స్ పెయింటింగ్స్ తో బాపుగారి పోట్రాయిట్ చిత్రాన్ని మరియు ఆయన వేసిన కొన్ని బొమ్మలను, ఆయన దర్శకత్వంలో వచ్చిన సినిమా పేర్లను వ్రాస్తూ బొమ్మల బ్రహ్మకు చిత్ర నివాళులు అర్పించారు. ఈ చిత్రం వేయడానికి 5 గంటల సమయం పట్టిందన్నారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ బాపు పూర్తి పేరు సత్తిరాజు వెంకట లక్ష్మి నారాయణ . ఆయన కుంచె పేరు బాపు. భారతదేశం గర్వించ తగ్గ చిత్రకారులు, దర్శకులు మన బాపు . ఆయన వేసిన బొమ్మల శైలి ప్రత్యేకమైనవి. ఆయన వ్రాసిన అక్షరాలు ఆణిముత్యాలు, ఆయన దర్శకత్వం లో వచ్చిన సినిమాలు అపూర్వ గ్రంథాలు. బాపు దర్శకుడిగా, చిత్రకారుడిగా, కార్టూనిస్ట్ గా తెలుగు వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఆయన వేసిన బొమ్మలు, కార్టూన్స్ లెక్క పెట్టడం సాధ్యం కాదు కష్టం. ఆయన 51 సినిమాలకు దర్శకత్వం వహించారు. ఆయన తీసిన సినిమాలు మంచి విలువలు గల, కుటుంబ సమేతంగా చూడ వలసిన సినిమాలు తీశారు. సంపూర్ణ రామాయణం, శ్రీరామాంజనేయ యుద్ధం, శ్రీరామ రాజ్యం వంటి ఎన్నో పౌరణిక



సినిమాలు, భక్త కన్నప్ప, త్యాగయ్య వంటి భక్తి రస సినిమాలు తీశారు. సాక్షి, ముత్యాలముగ్గు,బుద్ధిమంతుడు, అందాల రాముడు, మనవూరి పాండవులు, మంత్రి గారి వియ్యంకుడు, పెళ్లి పుస్తకం, మిస్టర్ పెళ్ళాం, రాధా గోపాలం ఇలా ఎన్నో గొప్ప సాంఘిక సినిమాలు తీశారు. ఏ ఎన్ ఆర్, ఎన్టీఆర్, కృష్ణ, శోభన్ బాబు, కృష్ణంరాజు, చిరంజీవి, బాలకృష్ణ వంటి అగ్ర కథానాయకులతో సినిమాలు తీశారు. హిందీలో కూడా కొన్ని సినిమాలు తీశారు. ఒక అందాల బొమ్మ ను వర్ణించడానికి బాపు గీసిన బొమ్మ వలె ఉందని అంటారు. బాపు



గీసిన బొమ్మకు సంతకం లేకపోయినా ఆయన శైలి చూసి బాపు బొమ్మ ను గుర్తు పడతారు. బహుముఖ ప్రజ్ఞశాలి అయిన బాపు గారికి ఎన్నో పురస్కారాలు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే 5 సార్లు నంది అవార్డ్స్, ఎన్నో జాతీయ పురస్కారాలు, కళా ప్రపూర్ణ అవార్డు, రఘుపతి వెంకయ్య నాయుడు అవార్డు,2013 లో భారత ప్రభుత్వంచే పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. ఇంకా ఎన్నో పురస్కారాలు అందుకున్నారు. కళామ తల్లి ముద్దు బిడ్డ బాపు బొమ్మల శైలి నాకు ఎంతో ఇష్టం. బాపు లేక పోయిన ఆయన వేసిన బొమ్మలు కోట్లాది కళాభి మానుల హృదయల్లో శాశ్వతంగా వుంటాయి.

## కొత్తూరు సుబ్బరాయునిలో ఆదివారం విశేష పూజలు

ఆలయ ఈవో యం.రామక్రిష్ణ
పాణ్యం డిసెంబర్ 14 పల్లె వెలుగు :



మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజలు,గంధం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో, పంచామృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో యం.రామక్రిష్ణ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు.సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆదివారం మరియు మంగళవారాల లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.

## ఆదోని జిల్లా ప్రకటించాలని గజ్జహల్లి గ్రామ ప్రజలు సంఘీభావం





**పెద్ద హరివారం మండలంలో గజ్జహల్లి గ్రామాన్ని విలీనం చేయాలని నిరసన..**
**తమ దళారీ వ్యవస్థ నిలిచిపోతుందని...**
**అవకాశవాదులు తమ స్వార్థం కోసం విలీనం వద్దంటున్నారు.**
**సామాన్య ప్రజలకు ఎటువంటి అభ్యంతరం లేదు.**
**అవకాశవాదుల మాటల నమ్మొద్దు..**
**పెద్ద హరివాణం మండలానికె గజ్జహల్లి గ్రామ ప్రజలు మద్దతు..**

హొళగుంద పల్లె వెలుగు డిసెంబర్ 14

ఆదోని జిల్లాగా ప్రకటించాలని నిరసన దీక్ష ఆదివారానికి 29వ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా గజ్జహల్లి గ్రామ ప్రజలు నిరసనకు ఆదివారం సంఘీభావం తెలిపారు. కూటమి ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన పెద్ద హరివాణం మండలంలో గజ్జహల్లి గ్రామాన్ని విలీనం చేయాలంటూ గజ్జహల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఆదోనిలో ఆదివారం నిరసన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పెద్ద హరివారం మండలంలో గజ్జహల్లి గ్రామాన్ని చేస్తే బస్సు సౌకర్యం కలదు. ప్రస్తుతం ఉన్న మండలానికి సామాన్య ప్రజలు వెళ్లలేదని పరిస్థితి ఒంటరి మహిళలు, వృద్ధులు వెళ్ళటానికి అసలే కుదరదు, వారు మండలానికి వెళ్లాలంటే ఎవరినైనా ఆశ్రయించాల్సిన పరిస్థితి, ప్రతినిత్యం వివిధ పనులపై గజ్జహల్లి గ్రామ ప్రజలు ఆదోనికి వెళ్తుంటారు. సామాన్య ప్రజలకు కూడా సజావుగా ఉంటుందని ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు గజ్జహల్లి గ్రామ ప్రజలు తెలిపారు. రాజకీయ కుట్రతో, తమ దళారీ వ్యవస్థ నిలిచిపోతుందని, కొంతమంది అవకాశవాద రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం విలీనం వద్దంటున్నారు, తప్పితే సామాన్య ప్రజలకు ఎటువంటి అభ్యంతరం లేదని గ్రామ ప్రజలు తెలిపారు. విలీనం చేయకుంటే పెద్ద ఎత్తున నిరసన చేస్తావని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జహల్లి గ్రామ ప్రజలు మాజీ సర్పంచ్ భీమలింగ, మహమ్మద్, చాకలి రామలింగ, హారుణ్ భాష, రమేష్ ఆచారి, ఆర్ టి ఐ యాక్ట్ అసోసియేషన్ స్టేట్ మెంబర్ వడ్డే విశ్వనాథ్ రాజు, పూజ రామలింగ, డిసి బొజ్జన్న, అక్క తంగి తిమ్మప్ప, మాజీ డీలర్ రాఘు, హెూచోల్లి బీమా, రమేష్, జగ్గప్పాచారి, కుమార్ స్వామి, మల్లేష్, గిరి రాజు, దాసరి రామ, బసప్ప, శివ రామ, పోత, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్ ను సన్మానించిన మున్నూరు కాపు సంఘం నాయకులు



భూపాలపల్లి డిసెంబర్ 14 పల్లె వెలుగు ప్రతినిధి:

గణపురం మేజర్ గ్రామపంచాయతీ నూతన గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన కటుకూరి రాధిక శ్రీనివాస్ లను ఆదివారం గణపురం గ్రామ మున్నూరు కాపు పటేల్స్ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీమతి శ్రీ కటుకూరి రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్తులో మున్నూరు కాపు సంఘానికి ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహాయ సహకారాలతో అన్ని విధాల సహాయ సహకారాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఘనపురం మున్నూరు కాపు పటేల్స్ పరపతి సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు బోట్ల శ్రీనివాస్ పటేల్, మండల అధ్యక్షుడు పుప్పాల దీపక్ పటేల్, ఆవుల రవి కిరణ్ పటేల్, చెలుమల్ల డా.సంపత్ పటేల్, కోవ్వూరి శ్రీనివాస్ పటేల్,చెరుకు నర్సింగం పటేల్, సిరంగి రాజేశ్వరరావు పటేల్, సిరంగి సుదయ్య పటేల్ ,తోట రవి పటేల్, కొవ్వూరు మహేందర్ పటేల్, బోట్ల రాజు పటేల్, విడిదినేని శంకర్ పటేల్ తోట నవీన్ కుమార్ పటేల్, సుంకరి రమేష్ పటేల్ పత్తేం రాజు పటేల్ పత్తేం ప్రభాకర్ పటేల్ పత్తేం శివ పటేల్ సిరంగి భద్రయ్య పటేల్ మిడిపెల్లి బాబురావు పటేల్ దేవ గణేష్ పటేల్ చింతనిప్పుల సంపత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధారం గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ విడిదినేని కవిత అశోక్ పటేల్ పాల్గొన్నారు.ం

## కోటగుళ్ళు గోమాతలకు దాన బస్తాల వికరణ



భూపాలపల్లి డిసెంబర్ 14 పల్లె వెలుగు ప్రతినిధి:

గణపురం మండలంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు తేలు మహేష్, దివ్య ల కుమార్తె లు సమన్వి శ్రీ విహాన్వి శ్రీ ల జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## ఓబీసీ కమిషన్‌కు రాజ్యాంగ హెూదా కల్పించాలి

**– కుల గణనతోనే సామాజిక న్యాయం.. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వాలి**
**– ఓట్ల బ్యాంకు రాజకీయాలకు చరమగీతం పాడాలి**
**– కర్నూలు 'ఓబీసీ సభ'లో మాజీ ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో :



జాతీయ వెనుకబడిన తరగతుల (ఓబీసీ) కమిషన్‌కు ఎస్సీ, ఎస్టీ కమిషన్ల తరహాలోనే పూర్తిస్థాయి రాజ్యాంగ హెూదా కల్పించాలని కర్నూలు మాజీ ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం కర్నూలు జిల్లా పరిషత్ మీటింగ్ హాల్‌లో నేషనల్ ఓబీసీ మోర్చా, %దీూవీజజుఖీ% (బామ్ సెఫ్) సంయుక్త ఆధ్వర్యంలో 'ఓబీసీ హక్కుల' సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ.. ఓబీసీల హక్కులు కేవలం మాటలకే పరిమితం కాకూడదని, అవి రాజ్యాంగ హామీలతోనే అమలవ్వాలని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా కుల జనగణన తప్పనిసరిగా నిర్వహించి, జనాభా ప్రాతిపదికన ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఓబీసీలను కేవలం ఓట్ల బ్యాంకుగా చూసే రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

సామాజిక న్యాయం మరియు హక్కుల సాధన కోసం గ్రామస్థాయి నుంచి ఉద్యమాలు నిర్మించాలని, ఇందుకోసం సంయుక్త కార్యాచరణ కమిటీలను ఏర్పాటు చేసి గ్రామ పర్యటనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డీజీపీ పూర్ణచంద్ర రావు, నేషనల్ ఓబీసీ మోర్చా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదోని జిల్లా ప్రజల గుండెచప్పుడు

**వైయస్సార్ పార్టీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 14





ఆదోని జిల్లా ఏర్పాటు ఆదోని డివిజన్ లోని కొంతమంది అధికారం అడ్డుపెట్టుకుని జిల్లాను ఏర్పాటు చేయకుండా ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి ఆదోని జిల్లాను అడ్డుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ఆదోని జిల్లా కోసం ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ఆర్ కూడలి లో విద్యార్థి వామపక్ష ప్రజా సంఘాలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం.

ఎమ్మిగనూరు,విద్యార్థి, యువజన, వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్సార్ సర్కిల్‌లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు (నాలుగో రోజు) ఆదోని ప్రాంత ప్రజల న్యాయ సాధన లక్ష్యంగా మారాయి. ఈ శాంతియుత పోరాటానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా పార్లమెంటరీ సమన్వయకర్త బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు బుట్ట శివ నీలకంఠ , జిల్లా ఉపాధ్యక్షులు కే,ఆర్ మురహరి రెడ్డి తో పార్టీ శ్రేణులు మద్దతు తెలియజేశారు.

దీక్షలో కూర్చున్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి సత్యన్నా ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి బాలరాజు పట్టణ కార్యదర్శి బాబు రైతు కూలీ సంఘం నాయకులు ఎల్లప్ప జేఏసీ నాయకులు బతకన్నా సత్యనారాయణరెడ్డి ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులు కృష్ణ రఘునాథ కాజా ఆఫ్రిది కు నిమ్మరసం అందజేస్తూ, ఈ ఉద్యమాన్ని ప్రజాస్వామ్య ఆకాంక్షల ప్రతీకంగా పేర్కొన్నారు.

దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురవుతున్న ఆదోని ప్రాంత ప్రజల న్యాయమైన హక్కుల సాధన కోసం విద్యార్థులు, యువజనులు, వామపక్ష నాయకులు ముందుండి పోరాట పథంలోకి రావడం గర్వకారణమని బుట్టా రేణుక అన్నారు. "ప్రాంత అభివృద్ధి, పరిపాలనా సౌలభ్యం, యువత భవిష్యత్తు కోసం ఆదోని జిల్లాగా ఏర్పడాలనే డిమాండ్ ప్రజల గుండె చప్పుడుగా మారింది. ఈ ఉద్యమం కేవలం విద్యార్థుల పోరాటం మాత్రమే కాదు, సమస్త ఆదోని ప్రాంత ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం" అని ఆమె స్పష్టం చేశారు.ప్రస్తుత అధికార పార్టీ నేతలు ఆదోని జిల్లా ఏర్పాటు ఇష్టపడకపోవడంతో ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతూ, ఎమ్మిగనూరు నియోజవర్గం కావాలని, పత్తికొండ నియోజవర్గం కావాలని చెబుతూ జిల్లా ఏర్పాటుకు అడ్డుపడుతున్నారని బుట్టా రేణుక ఎత్తిచూపారు.ఇలాంటి ప్రయత్నాలు ప్రజలు తిప్పికొడతారు రిలే నిరాహార దీక్షల్లో ముఖ్యమైన విద్యార్థి, యువజన, ప్రజా, వామపక్ష సంఘాల నేతలు మొహరంగా ఆదోని జిల్లా కావాలని పోరాడుతున్నారు. ఈ ప్రజా అభిప్రాయానికి మేము కట్టుబడి ఉంటామని, వైసిపి ప్రజల వెంట నడుస్తుందని" అని ఆమె మొగ్గ చూపారు.వైసిపి ప్రజా అభిప్రాయాల మేరకు ఆదోని జిల్లా ఏర్పాటు డిమాండ్ చేస్తుందని బుట్టా రేణుక తెలియజేశారు. "ఈ ప్రభుత్వం ఆదోని జిల్లాను ఏర్పాటు చేయకపోతే, రాబోయే రోజుల్లో వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వై,యస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఆదోని జిల్లాగా ప్రకటించేలా సాధిస్తామని" హామీ ఇచ్చారు. ప్రజల గళాన్ని వినే నాయకత్వం తమతో ఉందన్న నమ్మకాన్ని ఆమె మాటలు బలపరిచాయి.ఆదోని, పత్తికొండ రెవెన్యూ డివిజన్లు అన్ని అభివృద్ధి సూచికాల్లో వెనుకబాటుగా ఉన్నాయి. కోసిగి, పెద్దకడబూరు మండలాల్లో దక్షిణ భారతదేశంలోనే తక్కువ స్త్రీ అక్షరాస్యత, స్త్రీ–పురుష జనాభా నిష్పత్తి వ్యత్యాసం దేశంలోనే ఎక్కువగా ఉంది. కేంద్ర స్పాన్సర్డ్ స్కీమ్‌లు జిల్లా యూనిట్‌గా నిధుల కేటాయింపుతో అభివృద్ధికి దోహదపడతాయి. %వీ+చీ=జు+నా,ూవీ+హ్% (గ్రామీణ రోడ్లు), %జీజీవీ ,ూహీ% (గృహ నిర్మాణం), %=ఖవ్, దీ=+ఖీ, ఐవీఖీ% (గని ఆదాయం), %జమీణఖీ% (ప్రత్యేక ప్రాజెక్టులు) వంటి పథకాలతో పాటు సమగ్ర శిక్ష, %×జణూ, చీఎవీ, రాజ/రూ% సబ్ ప్లాన్, %ూవూవీఖుూ, ూవీఖవ్, చీఖీూవీ% మొదలైనవి జిల్లా కలెక్టర్ల ద్వారా అమలవుతాయి.సిపిఐ(ఎంఎల్), న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి సత్యన్న, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి బాలరాజు, పట్టణ కార్యదర్శి బాబు, రైతు కూలీ సంఘం నాయకులు ఎల్లప్ప, జేఏసీ నాయకులు బతకన్న, సత్యనారాయణరెడ్డి, విద్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులు కృష్ణ, రగునాథ, కాజా ఆఫ్రిది, నిమ్మరాజు మొదలైనవారు రిలే దీక్షలకు సంఘీభావం తెలిపి విరామం ప్రకటించారు.విద్యార్థుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షలు వృథా కాకుండా, ఆదోని జిల్లా ఏర్పాటు తుదలక్ష్య సాధన వరకు పోరాటం కొనసాగుతుందని ఉద్యమకారులు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం శాంతియుత పోరాటాలకు సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డి నజీర్ అహ్మద్, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరూపాక్షి రెడ్డి, నందవరం మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు మధుబాబు, జిల్లా మైనార్టీ విభాగ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్, జిల్లా చేనేత అధ్యక్షులు శివప్రసాద్, ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బి బసిరెడ్డి, చేనేత నియోజవర్గ అధ్యక్షులు మీసాల బండ నీలకంఠ, 25వ వార్డు ఇంచార్జ్ గంగులపాడు శ్రీనివాస్ రెడ్డి, 15వ వార్డ్ ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్, పట్టణ కార్యదర్శి గురువ మా భాష, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు షేక్ చాంద్, ఎమ్మిగనూరు మండల కార్యదర్శి తిమ్మాపురం బోయ బజారి, నాయకులు రామకృష్ణ, ఉరుకుంద గౌడ్, వీరాంజనేయులు, ఇబ్రహీం, ఎమ్మిగనూరు మండల గోనెగండ్ల మండల, నందవరం మండల మరియు పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవరగట్టు మళమాల్లేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు



హొళగుంద పల్లె వెలుగు డిసెంబర్ 14

దేవరగట్టు లో వెలసిన శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారికి ఆదివారం సందర్భంగా విశేష పూజలు నిర్వహించినట్లు అర్చకులు మల్లయ్య స్వామి, మహేష్ స్వామి తెలిపారు. ఈ పూజలో భాగంగా స్వామివారికి గంగాభిషేకం బిల్వర్చన, బండారు అర్చన నిర్వహించి, అమ్మవారికి కుంకుమార్చన, ఆకు పూజ చేసి, స్వామి, అమ్మవార్లను పూలమాలతో అలంకరించి మహా మంగళహారతి ఇచ్చినట్లు అర్చకులు తెలిపారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులు మెట్టు మెట్టుకు కుంకుమ, బండార అంటిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు.

## మంత్రి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఈరోజు నంద్యాలలో జిల్లా వార్షిక సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు మైనారిటీ ఉద్యోగుల సంక్షేమం, అభివృద్ధి అంశాలపై రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ తో కలిసి వారి నంద్యాల క్యాంపు కార్యాలయం నందు చర్చించడం జరిగింది. వార్షిక సమావేశంలో భాగంగా నంద్యాల నేషనల్ పీజీ కాలేజ్ నందు జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కొత్త కమిటీ మైనారిటీ ఉద్యోగుల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తుందని అసోసియేషన్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తూ మంత్రి ఫరూక్ కి జిల్లా నూతన కమిటీని పరిచయం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులు తెలిపిన అంశాల పట్ల సానుకూలంగా స్పందించి, మైనారిటీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, వారి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ సయ్యద్ అహ్మద్ హుస్సేన్, రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్ భాష, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహమ్మద్ అబులైజ్, ప్రధాన కార్యదర్శి అంజాద్ భాష హాజరయ్యారు. అలాగే, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ గౌస్, మహమ్మద్ ఖాసిం , అస్మద్దీన్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీశైలం సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైలం. డ
ిసెంబర్ 14
. (నంది పత్రిక ):





శ్రీశైల దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రీ రాయన శ్రీనివాసరావు మరియు వారి బృందం, విజయవాడ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఆదివారం సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో మూషికవాహన, భోశంభో... శివశంభో, లింగాష్టకం, తాండవ నృత్యం, అఖిలాండేశ్వరి తదితర గీతాలకు బిందుశ్రీ, మానస, లక్ష్మీగీర్వాణి, ఎస్ అనుశ్రీ, హిమశ్రీ తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.రెండవ కార్యక్రమములో భాగంగా శ్రీ రాజరాజేశ్వర భారత కళాసమితి, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# ప్రపంచ వికలాంగుల దినోత్సవం









## వికలాంగుల సంక్షేమమే మా ప్రాధాన్యం,,,,,, ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి,,,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 14

ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వికలాంగుల సాధికారత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ వికలాంగుల దినోత్సవం కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేని విధంగా వికలాంగులకు రూ. 6,000 / రూ. 10,000 / రూ. 15,000/- వరకు పెన్షన్లు అందిస్తోందని, అలాగే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, వైద్య, విద్యా, ఉపాధి మరియు ఇతర సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. శారీరకంగా సవాళ్లు ఉన్నా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే వికలాంగులు సమాజానికి ఆదర్శమని, వారి సాధికారతకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జి. నారాయణస్వామి %-% చైర్మన్, ఏపీ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల %డ% వయోవృద్ధుల కార్పొరేషన్, డి ఈ ఎఫ్ అల్ఫ్రెడ్ రాజు రాష్ట్ర అధ్యక్షులు, బీసీ నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో వికలాంగులు పాల్గొన్నారు.

# క్రీడాలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి





## - టిడిపి మండల నాయకులు

నందవరం, పల్లె వెలుగు డిసెంబర్ 14

నందవరం మండల పరిధిలో పూలచింత గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా పూలచింత గ్రామ సర్పంచ్ టీడీపీ నాయకులు బండే గురుస్వామి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ను ఆదివారం టిడిపి నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మండల నాయకులు,టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్, మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి,హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ, క్రీడలో మానసిక ఉల్లాసాన్నిస్తాయని అలాగే విద్యతోపాటు క్రీడలు కూడా యువతకు అవసరమని వారు సూచిచారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాచ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గజేంద్ర రెడ్డి, చిన్న కొత్తిలి బ్రహ్మానందరెడ్డి,నది కైరవిడి వీరారెడ్డి, నాగలదిన్నె సోమన్న, నందవరం లక్షప్ప, మాల నరసింహులు, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా క్రికెట్ టౌర్నమెంట్ ను ప్రారంభించిన

# ఎమ్మిగనూరు ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి

యువత ముందుకు రావాలి,,,,

నందవరం పల్లె వెలుగు డిసెంబర్ 14

క్రిస్టిమస్ పండుగ సందర్భంగా నందవరం మండలం ఇబ్రహీంపురం గ్రామంలోయువతలో క్రీడా స్ఫూర్తిని మరింత పెంపొందించాలనే సంకల్పంతో జిల్లా స్థాయి క్రికెట్ (టెన్నిస్ బాల్) టోర్నమెంట్ను ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి ప్రారంభించారుపండుగల వాతావరణంలో నిర్వహించిన ఈ క్రీడా మహోత్సవం గ్రామీణ యువతకు నూతన ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని అందించిందిఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు యువత జీవితంలో క్రమశిక్షణ, సహనం, పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుండాలని, గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ స్థాయికి ఎదిగే క్రీడాకారులు రావాలనే లక్ష్యంతో ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో అవసరమని అన్నారు

. యువత శారీరకంగా దృఢంగా, మానసికంగా బలంగా ఎదగాలంటే క్రీడలకు ప్రోత్సహము అవసరమని స్పష్టం చేశారు

పోటీల్లో పాల్గొన్న ప్రతి జట్టుకు



నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, గెలుపు ఓటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తిని నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ యువత ఐక్యతకు, గ్రామాల మధ్య స్నేహబంధాలకు నిదర్శనంగా నిలిచింది. పండుగల వేళ క్రీడల ద్వారా ఆనందాన్ని పంచుకోవాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో

రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మి గడ్డం నారాయణ రెడ్డిఇబ్రహీంపురం పురుషోత్తం రెడ్డి

జిల్లా యువజన విద్యార్థి విభాగ కార్యదర్శి ప్రకాశ్ రెడ్డి,మండల కార్యదర్శి బి. వెంకటేష్ఇబ్రహీంపురం సర్పంచ్ నాగేష్,

శివశంకర్ రెడ్డి, శంకరప్ప, గోవిందు, శివారెడ్డి, ఓంకార్, బండేష్ నరసింహులు, సీనప్ప ఆచారి దాసరి బీమా, ఠాగూర్, భీమయ్య ఎస్సీ కాలనీ నాయకులు సత్యన్ననందవరం మండలం సోషల్ మీడియా అధ్యక్షుడు మోహన్ రెడ్డి







వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మద్దిమాను గురప్ప స్వామిని దర్శించుకున్న బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిసెట్టి సుప్రజా నాగేంద్ర



**పోరుమామిళ్ల డిసెంబర్ 14 (పల్లె వెలుగు )**

ఆదివారం ఉదయం బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిసెట్టి సుప్రజా నాగేంద్ర గారు మద్దిమాను గురప్ప స్వామి దేవస్థానాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు ఆచరించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆమె స్వామివారిని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. ఈ సందర్భంగా చైర్మన్ సుప్రజా నాగేంద్ర గారు మాట్లాడుతూ, మద్దిమాను గురప్ప స్వామి దేవస్థానం మన ప్రాంతానికే కాకుండా కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల నుంచి కూడా భక్తులు విరివిగా దర్శించుకునే ప్రసిద్ధ క్షేత్రమని తెలిపారు. భక్తులందరికీ ఇలవేల్పు దైవంగా నిలిచిన ఈ స్వామివారు కొన్ని తరాలుగా భక్తులకు కొంగు బంగారమై ఉన్నారని పేర్కొన్నారు. ఇక్కడ భక్తులు పుట్టు వెంట్రుకలు తీయించుకోవడం, పొంగళ్ళు పెట్టుకోవడం వంటి సంప్రదాయ పూజలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని తెలిపారు. భక్తుల సౌకర్యాల దృష్ట్యా దేవస్థానంలో అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయని, ఈ ఆలయం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెంది పదింతలుగా విస్తరించాలని, భక్తుల కోరికలు నెరవేరాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గారి భర్త, పోరుమామిళ్ల మండల బీజేపీ అధ్యక్షులు నారిసెట్టి నాగేంద్ర గారు, కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు ఆచరించారు.

## లక్ష్మమ్మ దేవి ఆలయ నిర్మాణానికి లక్ష విరాళం





**నందవరం, పల్లె వెలుగు డిసెంబర్ 14**

నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మమ్మ దేవి దేవాలయం నిర్మాణానికి గ్రామానికి చెందిన భీమ్ రెడ్డి కుమారుడు రంగారెడ్డి ఒక లక్ష రూపాయలు విరాళాన్ని ఆదివారం గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా దాత రంగారెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆలయ నిర్మాణంలో నా సహకారం ఉండడం ఆనందంగా ఉందని తెలిపారు. నిర్మాణంలో ఉన్న సుంకలమ్మ దేవి ఆలయ నిర్మాణానికి కూడా రెండు లక్షలు రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముగతి ఈరన్నగౌడు,వీరుపాక్షిరెడ్డి,కొండారెడ్డి,గుగ్గిరి నరసింహులు,కొండన్న,రాము,అంజినయ్య,బోయ ఈరన్న,హుసేనయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం లో అంగరంగ వైభవంగా పల్లకీ ఉత్సవం







**శ్రీశైలం. డిసెంబర్ 14 . (నంది పత్రిక ):**

శ్రీశైలంలో లోకకల్యాణంకోసం దేవస్థానం ఆదివారం శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# ఖిద్మత్ సొసైటీ నుంచి వ్యాపారస్తులకు

### 16మందికి 8 లక్షల 50వేల రూపాయలకు పైగా వడ్డీ,,,,,,, ఋణాలు అందజేశారు,,,,,

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 14**

ఎమ్మినూరు పట్టణంలో కిద్ మత్ కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో వ్యాపారస్తులకు వడ్డీ లేని రుణాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి వ్యాపారవేత్త డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు పాల్గొని ఎమ్మిగనూరు పట్టణంలో కిద్ మత్ కోపరేటివ్ సొసైటీ వ్యాపార పాలిట ఒక వరమననీ వడ్డీ కి తీసుకుని వ్యాపారం చేసుకునే వారిరు ఎన్నో ఇబ్బందులు గురవుతారని వడ్డీ భూతం లో పడి బయటికి రాలేక చాలా మంది ఆత్మహత్య చేసుకుని వాళ్ళ కుటుంబాలు రోడ్డున పడిన సంఘటన మనం చూస్తూనే ఉన్నామని అన్నారు ఈ సొసైటీ నందు మెంబర్ చేరి వడ్డీ లేని రుణాలు పొంది మీ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ సందర్భంగా సొసైటీ



వ్యవస్థాపకులకి మరియు స్థానిక బి ఎం సి, మెంబర్స్ కి ఆయన తన హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు ఎమ్మిగనూరు పట్టణ ప్రజలకు మీరు చేస్తున్న సేవా చాలా గొప్పదని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో పట్టణ వ్యాపారస్తులు బి ఎం సి ,సభ్యులు పాల్గొన్నారు

# కరీంనగర్‌లో ప్రత్యక్షమైన అరుదైన పునుగు పిల్లి

శేషాచలం అడవుల్లో ఎక్కువగా కనిపించే అరుదైన జీవితిరుమల శేషాచలం కొండల్లో ఎక్కువగా కనిపించే అరుదైన పునుగు పిల్లి కరీంనగర్ పట్టణంలో ప్రత్యక్షమైంది. ఆదివారం ఉదయం హిందూపురి కాలనీలోని నారెడ్డి రంగారెడ్డి ఇంట్లో ఈ పునుగు పిల్లి కనిపించడంతో, కుటుంబ సభ్యులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.

సమాచారం అందుకున్న అటవీశాఖ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని పునుగు పిల్లిని క్షేమంగా పట్టుకున్నారు. క్షేమంగా పట్టుకుని డీర్‌పార్క్‌కు తరలించిన అటవీ సిబ్బంది అనారోగ్యంతో బాధపడుతున్నట్లు గుర్తించిన అధికారులు



అనంతరం దానిని స్థానిక డీర్‌పార్క్‌కు తరలించారు. పునుగు పిల్లి అనారోగ్యంతో బాధపడుతోందని, డీర్ పార్క్‌లో దానికి వైద్యం చేయిస్తామని ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారి నర్సింగరావు తెలిపారు. అది పూర్తిగా కోలుకున్న తర్వాత తిరిగి అటవీ ప్రాంతంలో వదలిపెడతామని చెప్పారు.

పునుగు పిల్లి ప్రత్యేకత

పునుగుపిల్లి (%జఱఙజవ్ ఙ్ఛ్%) అనేది పిల్లి జాతికి చెందినదిగా కనిపించినా, ఇది వివెరా కుటుంబానికి చెందిన అరుదైన క్షీరదం. రాత్రిపూట సంచరించే ఈ జీవులు దట్టమైన అడవుల్లో నివసిస్తాయి. దీని శరీరం నుంచి వెలువడే 'పునుగు తైలం'ను సుగంధ ద్రవ్యాల తయారీలో, ముఖ్యంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి అభిషేక సేవలో పవిత్రంగా వినియోగిస్తారు. అంతేకాకుండా, ఈ పిల్లి విసర్జన నుంచి సేకరించిన గింజలతో తయారుచేసే 'కోపి లువాక్' కాఫీ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనదిగా ప్రసిద్ధి చెందింది. సాధారణంగా అడవుల్లో ఉండే ఈ జీవులు ఇటీవల తరచుగా కరీంనగర్ వంటి పట్టణ ప్రాంతాల్లో కనిపించడం గమనార్హం.

శ్రీవారి అభిషేకంలో దీని తైలానికి ఎంతో ప్రాముఖ్యత

# ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి వడ్డెరుల డిమాండ్లను తీసుకెళ్తా

**వడ్డెరులంటే సీఎం చంద్రబాబు కు ఎంతో అభిమానం**

**వడ్డెరులను ఎస్ టీ జాబితాలో చేర్చే బాధ్యత మంత్రి బి సి జనార్ధన్ రెడ్డి తీసుకోవాలి**

**మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో




వడ్డెర కులస్థులు అంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎంతో అభిమానమని, వడ్డెర కులస్థుల న్యాయమైన డిమాండ్లను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని పాత సూరజ్ గ్రాండ్ హోటల్‌లో నంద్యాల జిల్లా వడ్డెర సంఘ సమావేశానికి బైరెడ్డి రాజశేఖరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వడ్డెరలు రాజకీయంగా, ఆర్థికంగా మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని, సమాజ అభివృద్ధిలో వడ్డెరల పాత్ర ఎంతో కీలకమన్నారు. యువత నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని ప్రజలకు ఉపయోగపడే దిశగా ముందుకు సాగాలని సూచించారు. మంత్రి బి సి జనార్ధన్ రెడ్డి, మంత్రి ఫరూక్ లు వడ్డెర కులస్థుల న్యాయమైన డిమాండ్, వడ్డెర కులాన్ని ఎస్. టీ జాబితాలో చేర్చే బాధ్యత తీసుకోవాలని, అసెంబ్లీ లో తీర్మానం చేయించి కేంద్ర ప్రభుత్వం కు పంపేలా చూడాలని సలహా ఇచ్చారు. మైనింగ్ రంగంలో వద్దేరులకు రాయల్టీ సభ్యత్వం, లీజ్ అనుమతిపై ప్రత్యేక హక్కులు కల్పించేలా ప్రభుత్వంపై వత్తిడి తెస్తామన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా, విద్యా పరంగా వడ్డెరలు బలోపేతం కావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు వడ్డే చక్రధర్ మాట్లాడుతూ వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి అసెంబ్లీలో తీర్మానం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నంద్యాల పట్టణంలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఆయన పేరుతో కమిటీ హాల్ నిర్మించాలని సూచించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా వడ్డెర కులస్థులకు రాజకీయ నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు కల్పించాలని, శ్రీశైలంలోని అఖిల భారత శ్రీశైల వడ్డే, వడ్డెర, ఒడియ రాజుల నిత్య అన్నదాన సత్రంలో జరుగుతున్న అక్రమాలకు ముగింపు పలికి నూతన కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మైనింగ్ రంగంలో వడ్డెరలకు రాయల్టీ సభ్యత్వం, లీజ్ పర్మిషన్లపై ప్రత్యేక హక్కులపై అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. వడ్డెర కుల ధ్రువీకరణ పత్రాల్లో వడ్డెర, ఒడియ వడ్డెర, వడ్డె రాజులు అనే పేర్లు స్పష్టంగా నమోదు అయ్యేలా తీర్మానం చేయాలని, ఆర్థిక, రాజకీయ, సామాజిక, విద్యా రంగాల్లో వడ్డెరలను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో వడ్డెర సంఘ నాయకులు శ్రీను, రామాంజనేయులు, జనార్ధన్, శ్రీరాములు, వెంకటసుబ్బయ్య, రామకృష్ణ సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డిని గజ మాలతో ఘనంగా సన్మానం చేశారు.

# ఓట్ల లెక్కింపు కీలకమైన దశ పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలి

**ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణింద్ర రెడ్డి**





భూపాలపల్లి డిసెంబర్ 14 పల్లె వెలుగు ప్రతినిధి:
ఓట్ల లెక్కింపు కీలకమైన దశ కావడంతో అధికారులు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి అన్నారు. ఆదివారం గ్రామ పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుంచి గ్రామ పంచాయతి ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా, పారదర్శకంగా సాగుతున్నదని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమర్థవంతమైన పర్యవేక్షణ కోసం ప్రతి మండలానికి ఒక జిల్లా అధికారిని పర్యవేక్షణ అధికారిగా నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. లెక్కింపు సమయంలో ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. కౌంటింగ్ కేంద్రాలలో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా నిర్వహించాలని, అభ్యర్థులు మరియు వారి ఏజెంట్లకు సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ శ్రీలత, భూపాలపల్లి, టేకుమట్ల, పలిమెల, చిట్యాల మండలాల ప్రత్యేక పర్యవేక్షణ అధికారులు డా కుమార స్వామి, విజయ్ కుమార్, క్రాంతి కిరణ్, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పి పి పి విధానంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విరమంచుకోవాలి

**సిపిఐ**

**జీవో నెంబర్.590.107.108.లను రద్దు చేయాలి సిపిఐ.**

**డిసెంబర్ 18 న. డోన్. ఆత్మకూరు డివిజన్ కేంద్రాలతో పాటు జిల్లా కేంద్రమైన నంద్యాల మెడికల్ కాలేజీ ల వద్ద జరుగు ఆందోళన జయప్రదం చేయండి**




పల్లె వెలుగు నంద్యాల రూరల్

రాష్ట్ర కూటమి ప్రభుత్వము నూతన వైద్య కళాశాలలో ప్రైవేట్ పబ్లిక్- ప్రైవేట్. పార్ట్నర్ షిఫ్ (పీపీపీ) విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వ తీసుకున్న నిర్ణయము ప్రమాదకరమైనదని ఈ విధానం సామాజిక న్యాయం విద్యార్థుల హక్కులు ఉపాధి భద్రత పేద మధ్యతరగతి వర్గాల భవిష్యత్తుపై తీవ్రమైన పనుకుల ప్రభావాలు చూపుతుందని ఇది రాజ్యాంగం లోని మౌలిక సూత్రాలకు విరుద్ధమై సామాజిక వర్గాల అభివృద్ధికి భంగం కలిగించే చర్య అని ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో డిసెంబర్ 18 తేదీన నంద్యాల. డివిజన్ కేంద్రాలలో ఆత్మకూరు. డోన్. తో పాటు జిల్లా కేంద్రమైన నంద్యాల మెడికల్ కాలేజీ ల వద్ద జరుగు ఆందోళన జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో సమావేశం జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు. జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. సిపిఐ జిల్లా సమితి సభ్యులు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్ బాబు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న. ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి. శ్రీనివాసులు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం. వర్కింగ్ ప్రెసిడెంట్ జి హరినాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. మాట్లాడుతూ. రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో కొత్తగా 17 వైద్య కళాశాలలు కళాశాలలు రాష్ట్రంలో వైద్య సీట్ల సంఖ్య పెరుగుతుందని వేలాది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆశించడం జరిగింది కానీ గత ప్రభుత్వ జీవో నెంబర్ 107.108. తీసుకువచ్చి సెల్ఫ్ ఫైనాన్స్ ద్వారా ఆయా మెడికల్ కాలేజీలలో సీట్లను భర్తీ చేయాలని నిర్ణయించడంతో వాటిని వ్యతిరేకిస్తూ వామపక్షా విద్యార్థి ప్రజా సంఘాలు ప్రజా సంఘాలుతీవ్రంగా ఉద్యమించాయని యజమాన్య కోట సీటును 12 లక్షలు ఎన్నారై కోటా సీటును 20 లక్షల వసూలు చేస్తారంటూ ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం జనసేన పార్టీలు తీవ్రంగా విమర్శించాయి కానీ అధికారం చేపట్టగా ఇదే కూటమి పార్టీలు జీవో నెంబర్ 107. 108. లను. వాటిని వ్యతిరేకిస్తూ వామపక్షా విద్యార్థి ప్రజా సంఘాలు తీవ్రంగా ఉద్యమించాయని కానీ అధికారం చేపట్టగా ఇదే కూటమి పార్టీలు జీవో నెంబర్ 107 108 లను రద్దు చేయకపోగా వైద్య విద్యను పి పి విధానంలో పూర్తిగా ప్రవేటుకు అప్పగించేందుకు నిర్ణయం తీసుకోవడం దుర్మార్గ చర్య అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి జీవో నెంబర్ 590 ని తక్షణమే ఉపసంహరించుకొని గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలు 107. 108.లను రద్దు చేయాలని నూతన వైద్య కళాశాలలకు పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మించి నిర్వహించాలని. వాటిని శాశ్వత ప్రభుత్వ ప్రజా ఆస్తులుగా నిలిపి పేద ప్రజల వైద్య విద్య హక్కును సామాజిక న్యాయాన్ని భవిష్యత్తు తరాల అవకాశాలను కాపాడాలని పై నాయకులు డిమాండ్ చేశారు.

# జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ నేర నియంత్రణే లక్ష్యంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ

**అనుమానితులు, నేర చరిత్ర గలవారు,రౌడీ షీటర్ల ఇళ్లలో సోదాలు**

**సరైన ధ్రువపత్రాలు లేని 15 మోటార్ సైకిల్లు 22 క్వాటర్ బాటిల్లు స్వాధీనం**

**పోలీస్ వారి సహాయం కొరకు 100/112 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేసి సహాయం పొందవచ్చు.**



పల్లె వెలుగు నంద్యాల క్రైమ్

నంద్యాల జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ నేర నియంతరణ లక్ష్యంగా మరియు ప్రజల రక్షణ వారి భద్రతకు భరోసా కల్పించేందుకు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సూచనలతో గడివేముల పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామమైన పెసరవాయి నందు మరియు మహానంది పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపురం గ్రామం నందు ఆత్మకూరు సబ్ డివిజన్ లోని వెలుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంతకందాల గ్రామం నందు ఆయా పోలీస్ స్టేషన్ అధికారులు వారి సిబ్బంది నేటి తెల్లవారుజామున కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ ఆపరేషన్ లో సరైన ధ్రువపత్రాలు లేని 15 మోటార్ సైకిల్ లను,22 క్వాటర్ బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ నేరాలను ముందస్తుగా అరికట్టి గ్రామాలలో శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై నిఘా కొరకు, ప్రజల రక్షణ వారి భద్రతకు పోలీసులు ఉన్నారనే భరోసా కల్పించడం మరియు ప్రతి చోట పోలీసుల నిఘా ఉంటుందని సుస్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవడం ద్వారా అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించవచ్చునని లక్ష్యంతో ఈ సోదాలు నిర్వహించడం జరిగిందన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, రౌడీ షీటర్లు,మరియు నేర చరిత్ర గలవారి ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగిందని, రౌడీషీటర్లకు నేరచరిత్ర గల వారికి అక్కడే కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. నంబర్ ప్లేట్ లేని వాహనాలు, సరైన ధ్రువపత్రాలు లేని మోటార్ సైకిల్ ను తనిఖీ చేసి వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. గ్రామంలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, చిన్నారులపై జరిగే నేరాలు, బాల్యవివాహాలు మరియు సి సీ కెమెరాల ప్రాధాన్యత మొదలగు వాటిపై అవగాహన కల్పించడంతో పాటు పోలీసు వారి తక్షణ సహాయం కొరకు 100/112 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేసి పోలీసు సహాయం పొందవచ్చునని తెలియజేయడం జరిగింది.

# జిల్లావ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రౌడీషీటర్లకు,నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసు అధికారులు

**నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి.**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.**



పల్లె వెలుగు నంద్యాల క్రైమ్

నంద్యాల జిల్లా జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా కొనసాగాయి

**- జిల్లా ఎస్పీ**



**భూపాలపల్లి డిసెంబర్ 14 పల్లె వెలుగు ప్రతినిధి:**
రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ గిద్దముత్తారం పోలింగ్ బూత్‌ను భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా కొనసాగాయని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రంలో ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే వాటిని వెంటనే పరిష్కరించాలని, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహించాలని అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు చేశారు.

## రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన అదనపు కలెక్టర్



**భూపాలపల్లి డిసెంబర్ 14 పల్లె వెలుగు ప్రతినిధి:**
టేకుమట్ల మండల పరిధిలోని రామకిష్టాపూర్, భూపాలపల్లి మండలం ఎస్ ఎం కొత్తపల్లి పోలింగ్ కేంద్రాలను ఆదివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో సౌకర్యాలు, పోలింగ్ సిబ్బంది హాజరు, భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ జరిగిన సరళిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఓటరు నిర్భయంగా ఓటు హక్కు వినియోగానికి పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఏదేని సమస్య వస్తే తక్షణమే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ అనిత తదితరులు పాల్గొన్నారు.

## రహదారులపై వరి ధాన్యం అరబెట్టడం,హార్వెస్టర్లను రోడ్లపై పార్క్ చేయడం ప్రమాదకరం

**- జిల్లా ఎస్పీ**

**భూపాలపల్లి డిసెంబర్ 14 పల్లె వెలుగు ప్రతినిధి:**



రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, ప్రజల భద్రతకు సహకరించాలని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ కోరారు. ఎస్పీ మాట్లాడుతూ కొంతమంది రైతులు వరి ధాన్యాన్ని రహదారులపై అరబెట్టడం వల్ల రహదారులు ఇరుకుగా మారి, ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ధాన్యం చుట్టూ రాళ్లు పెట్టడం, బ్లాక్ పాలిథిన్ కవర్లతో కప్పడం వలన రాత్రి వేళల్లో వాహనదారులు గమనించలేక ప్రమాదాలు జరిగే అవకాశముందని పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఈ విధమైన ఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. రహదారులపై ధాన్యం అరబెట్టడం ప్రజల ప్రాణ భద్రతకు ముప్పుగా మారుతుందని స్పష్టం చేశారు. కావున రైతులు గ్రామ పంచాయతీ ప్రాంగణాలు, ఖాళీ స్థలాలు లేదా రహదారులకు దూరంగా ఉన్న సురక్షిత ప్రదేశాలను మాత్రమే వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రోడ్లపై హార్వెస్టర్లను నిలిపివేయడం వలన చలికాలంలో పొగమంచు కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ విధంగా రహదారులపై వాహనాలు, హార్వెస్టర్లు పార్క్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# రెండో విడత ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**భూపాలపల్లి డిసెంబర్14 పల్లె వెలుగు ప్రతినిధి:**
భూపాలపల్లి మండలం గోర్లవీడ్ గ్రామపంచాయితీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలోని ఏర్పాట్లు, భద్రతా చర్యలను ఎస్పీ సమీక్షించారు. ఓటర్లు క్యూలైన్ తప్పనిసరిగా పాటించాలని, అనవసరంగా గుంపులుగా ఉండకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు. గ్రామపంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా కొనసాగుతున్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు.



## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**భూపాలపల్లి డిసెంబర్ 14 పల్లె వెలుగు ప్రతినిధి:**
జయశంకర్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదివారం భూపాలపల్లి మండల పరిధిలోని గొర్లవీడు ప్రాథమికోన్నత పాఠశాలను ఎస్పి సంకీర్త్ తో కలిసి పరిశీలించారు. అనంతరం కొంపెల్లి జడ్పీ ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 10.55 గంటలకు నమోదైన పోలింగ్ శాతం పరిశీలించి పోలింగ్ కేంద్రాల సందర్శన ఫారంలో సంతకాలు చేశారు. గొర్లవీడు ప్రాథమికోన్నత పాఠశాలలో 3496 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగానికి 12 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే కొంపెల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో 2125 ఓటర్లు ఓటు హక్కు వినియోగానికి 8 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, పోలింగ్ జరుగుతున్న అంశాలను సమగ్రంగా పరిశీలించారు. వయోవృద్ధులను, దివ్యాన్ గులకు వీల్ ఛైర్ సదుపాయం కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో రెండో విడత భూపాలపల్లి, చిట్యాల,టేకుమట్ల,పలిమెల మండలాలలో గ్రామ పంచాయతి ఎన్నికలకు పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. ప్రజలు ఉదయం 7 గంటల నుండే ఓటు హక్కు వినియోగానికి పోలింగ్ కేంద్రాలకు వస్తున్నారని తెలిపారు. ఇంకా ఓటుహక్కు వినియోగించని ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. మధ్యాహ్నం వంటి గంట వరకు మాత్రమే పోలింగ్ జరుగుతుందని, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్లు లెక్కింపు ప్రక్రియ ప్రారంభించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ తరుణి ప్రసాద్, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద హరివణం మండలం వద్దు - ఆదోని మండలమే ముద్దు

**16 గ్రామాలను ఆదోని మండలంలోని కొనసాగించాలి**



**ఆదోని పల్లె వెలుగు డిసెంబర్ 14**
కొంక మీనాక్షి నాయుడు 16 గ్రామాల ప్రజాప్రతినిధుల ఏకగ్రీవ వినతి ఈరోజు ఆదోనిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మరియు నియోజకవర్గ ఇంచార్జ్ కొంక మీనాక్షి నాయుడు నివాసంలో 16 గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు మరియు ముఖ్య నాయకులతో కీలక సమావేశం జరిగింది. తమ గ్రామాలను కొత్తగా ప్రతిపాదించిన పెద్ద హరివణం మండలంలో కలపవద్దని, యధావిధిగా ఆదోని మండలంలోనే కొనసాగించాలని 16 గ్రామాల ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో తీర్మానం చేశారు. ఈ మేరకు తమ విన్నపాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దృష్టికి, అలాగే మంత్రివర్గ ఉపసంఘం (క్యాబినెట్ సబ్ కమిటీ) మరియు మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి తమకు న్యాయం చేయాలని కొంక మీనాక్షి నాయుడు విజ్ఞప్తి చేశారు.

## హయగ్రీవుడి విశిష్టత



**పల్లె వెలుగు:** హయగ్రీవుడు అంటే ఏ దేవుడు? జీవులను, యజ్ఞాలను సృష్టించిన పరమాత్మ ఈయజ్ఞాలచే సుఖాన్ని పొందండి, ఈ యజ్ఞములు ఆచరిస్తే మీకు ముక్తికి కావలసిన సర్వం లభించును అని మనకు తెలియ చేసారు పరమాత్మ గీతలో యజ్ఞములను చేయమన్నారు పరమాత్మ. సమస్తమునూ పొందమన్నారు. యజ్ఞమును అసలు మొదట చేసిందిఎవరు. మహాభారతంలో శ్రీహయగ్రీవస్వామి ఆవిర్భావం గురించి ఓచక్కటి ఇతివృత్తం ఉంది. నారాయణుడి సంకల్పంతో బ్రహ్మ, ఇంద్రాది దేవతలు సృజింపబడ్డారు. ఇంద్రాది దేవతలు బ్రహ్మ వద్దకు వెళ్ళి మేము ఇప్పుడు ఏమిచేయాలి అని అడగడంతో బ్రహ్మ నాకూ ఏమీ తెలియదు నన్ను సృజించిన నారాయణుడి అడుగుతాను అని ధ్యానంలో కూర్చున్నారు. అప్పుడు నారాయణుడు కనిపించలేదు కాని వినిపించారు. మీరందరూ నారాయణ యజ్ఞం చేయండి, అన్నీ విశదమవుతాయి అని తెలియ చేసారు బ్రహ్మకు. అదిగో అలా బ్రహ్మాది దేవతలు నారాయణ యజ్ఞం చేసారు మొట్టమొదటి సారిగా. యజ్ఞ ఫలితంగా శ్రీహయగ్రీవస్వామి దర్శనం అనుగ్రహించారు, బ్రహ్మాది దేవతలకుజ్ఞానోదయం అయింది ఆయన దర్శన భాగ్యంతోనే. వారికి కర్తవ్యం బోధపడింది. జీవుల సృష్టి మొదలైంది. శ్రీహయగ్రీవస్వామి జ్ఞానప్రదాత. స్మరణతోనే అజ్ఞానం తొలగిపోతుంది. విష్ణుసహస్ర నామాలలో ఆదిదేవః మహాదేవః దేవేశః దేవభృద్గురుః “ అని అద్భుత నామాలు ఉన్నాయి. భృత్ అంటే పోషించడం. దేవతలను పోషించు వాడు, దేవతలకు గురువు అని భాష్యం చెప్పారు ఆదిశంకరులు దేవభృద్గురుః నామానికి. మహాదేవః అంటే దేవతలకు దేవుడు అని. శ్రీహయగ్రీవస్వామి ఆది దేవుడు, దేవతలకు దేవుడు, దేవతలకు ప్రభువు, దేవతలకు కూడా గురువు అని తెలియ చేసారు. ఓరోజు హయగ్రీవులు అమ్మవారి దర్శనానికి వెళ్ళారు మణిద్వీపానికి. అక్కడ వశిన్యాది వాగ్దేవతలు కూర్చుని అమ్మవారిని స్తుతిస్తున్నారు. ఆస్తుతే శ్రీలలితాసహస్ర ( రహస్య ) నామాలు. స్వామి ఆస్తుతిని విని ఆనందించడం జరిగింది అమ్మవారి అద్భుత నామాలు లభించాయి తరించడానికి. జ్ఞానానంద మయం దేవం

# గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్‌లుగా గెలిపించండి

## – భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి డిసెంబర్ 14 పల్లె వెలుగు ప్రతినిధి:**
గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ లుగా గెలిపించుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం శాయంపేట మండలంలోని నేరేడుపల్లి, అప్పయ్యపల్లి, ప్రగతిసింగారం, కాట్రపల్లి, సాధనపల్లి, సూర్యనాయక్ తండా, గంగిరేణిగూడెం, వసంతాపూర్ గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ముఖ్య నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే చాలా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు.



గ్రామాల్లో నాయకులు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు కలిసికట్టుగా పనిచేయాల న్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు.

# కోపం అనేది చేతిలోపట్టుకున్న నిప్పుకణిక లాంటిది



**పల్లె వెలుగు:** ఒకానొకప్పుడు గౌతమబుద్ధుడు దేశపర్యటన చేస్తూ ఒక గ్రామానికి చేరుకున్నాడు. ఆయన రాక తెలిసిన గ్రామ ప్రజలు, ఆయన ప్రసంగం వినడానికి తండోపతండాలుగా తరలివచ్చారు. ఆరోజు బుద్ధుడు సహనం మరియు క్షమాపణ గురించి బోధిస్తున్నాడు. ఆయనప్రశాంతమైన స్వరంతో, కోపం అనేది చేతిలో పట్టుకున్న నిప్పుకణిక లాంటిది.అది ఇతరుల మీద వేయాలని నువ్వు అనుకుంటావు, కానీ అది ముందుగా కాల్చేది నీచేతినే. అందుకే కోపాన్ని వదిలేయండి, క్షమించడంనేర్చుకోండి అని చెప్పాడు. ఆజనసమూహంలో బాగా కోపిష్టి అయిన ఒక వ్యక్తి కూడా కూర్చొని ఉన్నాడు. బుద్ధునిమాటలు అతనికి అస్సలు నచ్చలేదు. ఆవేశంతో లేచి నిలబడి, నీలాంటి మోసగాడిని నేనెప్పుడూ చూడలేదు. నీస్వార్థం కోసం అమాయకప్రజలను మభ్యపెడుతున్నావు. నీకు సిగ్గు అనిపించడం లేదా? అని నానా బూతులు తిట్టాడు. బుద్ధుడు మౌనంగా ఉండి పోయాడు.ఆయన ముఖంలో అదే ప్రశాంతత. అది చూసి ఆవ్యక్తికి కోపం ఇంకా పెరిగి పోయింది. ఆక్రోశంతో బుద్ధుని దగ్గరకు వచ్చి, ఆయన ముఖం మీద ఉమ్మివేసి, విసురుగా అక్కడి నుండి వెళ్ళిపోయాడు. అయినా సరే, బుద్ధుడు ఏమాత్రం చలించలేదు. చిరునవ్వుతో తన ఉత్తరీయంతో ముఖం తుడుచుకొని, యధావిధిగా తన ప్రసంగాన్ని ముగించి, శిష్యులతో కలిసి పక్క గ్రామానికి బయలుదేరాడు.ఇంటికి వెళ్ళిన ఆకోపిష్టి వ్యక్తికి మనసులో ప్రశాంతత కరువైంది. రాత్రంతా బుద్ధుని ప్రశాంతమైన ముఖమే గుర్తుకు రాసాగింది. కోపం తగ్గేకొద్దీ, పశ్చాత్తాపం మొదలైంది. నేను ఎంత తప్పు చేశాను? సాక్షాత్తూ బుద్ధుని అవమానించానా? అని మధన పడసాగాడు. మరుసటి రోజు ఉదయాన్నే పరుగు పరుగున బుద్ధుడు ఉన్న ప్రదేశానికి వెళ్ళాడు. కానీ అప్పటికే బుద్ధుడు వేరే గ్రామానికి వెళ్ళిపోయాడని తెలిసింది. ఆ వ్యక్తి పక్క గ్రామానికి వెళ్లి, అక్కడ ప్రసంగం ఇస్తున్న బుద్ధుని చూసి, పాదాల మీద పడి ఏడ్చాడు. స్వామీ నన్ను క్షమించండి, నేను చాలాపెద్ద పాపం చేశానని వేడుకున్నాడు. బుద్ధుడు ఆశ్చర్యంగా, ఎవరు నువ్వు? ఎందుకు క్షమాపణ అడుగు తున్నావు? ఆవ్యక్తి, గురువుగారు, నన్ను మర్చి పోయారా? నిన్న మిమ్మల్ని అందరి ముందు తిట్టి, మీ ముఖం మీద ఉమ్మివేసింది నేనే. నాతప్పును నేను తెలుసుకున్నాను, దయచేసి నన్ను క్షమించండి అన్నాడు. అప్పుడు బుద్ధుడు నవ్వుతూ సోదరా ! నిన్న జరిగిన సంఘటనను, నిన్న నన్ను నిందించిన ఆ వ్యక్తిని, నీ కోపాన్ని నేను నిన్ననే, అక్కడే వదిలేసి వచ్చేశాను. ఇప్పుడు నాముందు ఉన్నదిపశ్చాత్తాపంతో ఉన్న ఒక కొత్త మనిషి. గడిచిపోయిన నిన్నటిని మోస్తూ, నీవర్తమానాన్నెందుకు భారం చేసుకుంటావు? గతాన్ని అక్కడే వదిలేసి, ఈక్షణంలో జీవించు. నిజజీవితానికి స్ఫూర్తి కోపం అనేది ఇతరుల మీద విసరడానికి పట్టుకున్న నిప్పు లాంటిది. అది ముందుగా నిన్నే కాలుస్తుంది. కోపం నీ మనశ్శాంతిని, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. కోపంలో ఉన్నప్పుడు నీవు తీసుకున్న ఏనిర్ణయమైనా, తర్వాత బాధపడేలా చేస్తుంది.నిన్న జరిగిన గొడవలను, అవమానాలను ఈరోజుకి మోసుకురావద్దు.నిన్నటిది, నిన్నటితోనే వదిలేయాలి. ప్రతి ఉదయం ఒక కొత్త అవకాశం. పాత పగలతో ఈకొత్త రోజును కలుషితం చేయకూడదు. గతాన్ని మార్చలేం, భవిష్యత్తు మన చేతిలో లేదు. మనకు ఉన్నది ఈక్షణం మాత్రమే. దాన్ని ఆస్వాదించు. ఎవరైనా నిన్ను తిట్టినప్పుడు నువ్వు కోప్పడితే, నీసంతోషం యొక్క రిమోట్ కంట్రోల్ వాళ్ళ చేతిలో పెట్టినట్లే. నీ ఎమోషన్స్ నీకంట్రోల్‌లోనే ఉండాలి. ఎవరైనా బహుమతి ఇస్తే నువ్వు తీసుకోకపోతే అది వాళ్ళ దగ్గరే ఉండిపోతుంది. అలాగే, ఎవరైనా తిడితే దాన్ని నువ్వు స్వీకరించనంత వరకు అది నిన్ను తాకదు. కొన్నిసార్లు మాటల కంటే మౌనమే ఎదుటి వారికి గట్టి సమాధానం చెబుతుంది. ఎదుటివారి కోసం కాదు, నీప్రశాంతత కోసం క్షమించు. ద్వేషం అనే బరువును దించుకో. తప్పు చేయడం సహజం. కానీ ఆవ్యక్తిలా తప్పు తెలుసుకుని పశ్చాత్తాపపడటం గొప్ప విషయం. నీమీద ఉమ్మి వేసినా సరే, దాన్ని తుడుచు కుని ముందుకు వెళ్ళగలిగే స్థితప్రజ్ఞత పెంచుకోవాలి.చివరగా ఒక్కమాటలో చెప్పాలంటే నిన్నటి సమస్యలను సమాధిచేసి, ఈరోజును కొత్తగా, చిరునవ్వుతో ప్రారంభించడమే నిజమైన జీవితం.

# ఈ నెల 15న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### అర్జీలు meekosam.ap.gov.in లో నమోదు చేసుకోవచ్చు

### సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**



ఈ నెల 15న (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో meekosam.ap.gov.in ద్వారా కూడా సమర్పించవచ్చన్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

# సమస్య మీది - పరిష్కారం చేసే బాధ్యత మాది

**దొర్నిపాడు డిసెంబర్ 14పల్లె వెలుగు న్యూస్**



ప్రతి సోమవారంప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యత మాది అనితహాశీల్దార్ సుభద్ర అన్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా వేదిక కార్యక్రమాన్ని తాసిల్దార్ కార్యాలయం దొర్నిపాడు మండలం నందు జరుపబడు తుంది అన్నారు కావున దొర్నిపాడు మండలం లోని ప్రజలు వారి సమస్యలను సోమవారం జరుగు " ప్రజా సమస్యల పరిష్కార వేదిక" నందు అర్జీలు ఇవ్వవలసినదిగ కోరారు,మీ సమస్య మా పరిధిలో పరిష్కరించబడును. మా కార్యాలయం నందు పరిష్కారం కానీ ఆర్జీలను నంద్యాల రెవెన్యూ విభాగాధికారి కార్యాలయం నంద్యాల నందు పరిష్కారం కోసము పంపడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు


# పురివిప్పిన నెమళిపై దాడి చేసిన పులి

**పల్లె వెలుగు:**పురివిప్పిన నెమళిపై దాడి చేసిన పులి. దీంతో నెమళి పిల్లలు సైతం తమప్రాణాలను కాపాడుకోవడానికి పులి ఉన్న ప్రదేశం నుండి తలోదిక్కుకు పారిపోయాయి. ఇక చివర్లో నెమలి అందంగా డ్యాన్స్ చేస్తుండటం, మరోవైపు పులి తన బిడ్డలను పాలిస్తున్న దృశ్యాలు ఎంతో అద్భుతంగా కనిపించాయి. వీడియో చూసిన ప్రతి ఒక్కరూ దీనిపై ఫిదా అవుతున్నారు. చేతిలో స్మార్ట్ ఉండి ఇంటర్ నెట్ సదుపాయం ఉండలే గానీ, సోషల్ మీడియా వినియోగదారులకు వినోదానికి లోటు లేదు. ప్రతి రోజూ సోషల్ మీడియాలో అనేక వీడియోలు వైరల్ అవుతుంటాయి. అందులో మనుషులు చేసే వింత వింత పనులు, జంతువుల, పక్షులు, పాములకు సంబంధించిన అనేక వీడియోలు ఇంటర్ నెట్‌లో కనిపిస్తాయి. ఇకఅడవి జంతువులకు సంబంధించిన వీడియోలు తరచుగా సోషల్ మీడియాలో షేర్ అవుతూ ఉంటాయి. వీటిలో భయానక పులి వీడియోలు మాత్రమే కాకుండా, కొన్ని మైండ్ బ్లోయింగ్ వీడియోలు కూడా ఉన్నాయి. ఒకేసారి భిన్న రకాల అనుభవాలను అందించే వీడియోలు కూడా వైరల్ అవుతాయి. ఇప్పుడు ఇలాంటి వీడియో ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతూ వైరల్ అవుతోంది. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఈవీడియో పులి, నెమలికి సంబంధించినది.ఈవీడియోలో ఒక నెమళి చుట్టునిలబడి ఉన్న పిల్లల మధ్య నెమలి డ్యాన్స్ చేస్తోంది. ఇతర నెమళ్ళు ఉల్లాసంగా అటూ ఇటూ తిరుగుతూ ఆనందిస్తుండగా, నృత్యం చేస్తున్న నెమలిని వేటాడేందుకు వెనుక నుంచి అప్పుడే వచ్చింది ఒక పెద్ద పులి. నెమలి పురి విప్పి ఆనందంగా డ్యాన్స్ చేస్తుండగా, వెనుక నుండి వచ్చిన పులి వేగంగా



ఆనెమలిపై దాడి చేస్తుంది. నెమలిపై దాడి చేయడానికి పంజా పంజా విసురుతూ అమాంతంగా ఎగురుతుంది. అంతలోనే నెమలి తన చాకచక్యంతో అమాంతంగా గాల్లోకి ఎగురుతూ చెట్టుకొమ్మ మీద ఎక్కి కూర్చుంటుంది. నెమలి పిల్లలు సైతం తమ ప్రాణాలను కాపాడుకోవడానికి పులి ఉన్న ప్రదేశం నుండి తలోదిక్కుక్కు పారిపోతాయి. ఇక చివర్లో నెమలి అందంగా డ్యాన్స్ చేస్తుండటం,మరోవైపు పులి తన బిడ్డలను పాలిస్తున్న దృశ్యాలు ఎంతో అద్భుతంగా కనిపించాయి.వీడియోచూసిన ప్రతి ఒక్కరూ ఆనెమలి పిల్లలు సైతం తమ ప్రాణాలను కాపాడుకోవడానికి పులి ఉన్న ప్రదేశం నుండి తలోదిక్కుక్కు పారిపోతాయి. ఇక చివర్లో నెమలి అందంగా డ్యాన్స్ చేస్తుండటం, మరోవైపు పులి తన బిడ్డలను పాలిస్తున్న దృశ్యాలు ఎంతో అద్భుతంగా కనిపించాయి. వీడియో చూసిన ప్రతి ఒక్కరూ ఆ దృశ్యాలకు ఫిదా అవుతున్నారు. DealsBazar24/7
Tiger Hunting Peacock
చేతిలో స్మార్ట్ ఉండి ఇంటర్ నెట్ సదుపాయం ఉండేలే గానీ, సోషల్ మీడియా వినియోగదారులకు వినోదానికి లోటు లేదు. ప్రతి రోజూ సోషల్ మీడియాలో అనేక వీడియోలు వైరల్ అవుతుంటాయి. అందులో మనుషులు చేసే వింత వింత పనులు, జంతువుల, పక్షులు, పాములకు సంబంధించిన అనేక వీడియోలు ఇంటర్‌నెట్‌లో కనిపిస్తాయి. ఇక అడవి జంతువులకు సంబంధించిన వీడియోలు తరచుగా సోషల్ మీడియాలో షేర్ అవుతుంటాయి. వీటిలో భయానక పులి వీడియోలు మాత్రమే కాకుండా, కొన్ని మైండ్ బ్లోయింగ్ వీడియోలు కూడా ఉన్నాయి. ఒకేసారి భిన్న రకాల అనుభవాలను అందించే వీడియోలు కూడా వైరల్ అవుతాయి. ఇప్పుడు ఇలాంటి వీడియో ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతూ వైరల్ అవుతోంది.సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఈ వీడియో పులి, నెమలికి సంబంధించినది,. ఈ వీడియోలో ఒక నెమలి చుట్టునిలబడి ఉన్న పిల్లల మధ్య నెమలి డ్యాన్స్ చేస్తోంది. ఇతర నెమళ్లు ఉల్లాసంగా తిరుగుతూ ఆనందిస్తుండగా, నృత్యం చేస్తున్న నెమలిని వేటాడేందుకు వెనుక నుంచి అప్పుడే వచ్చింది ఒక పెద్ద పులి. నెమలి పురి విప్పి ఆనందంగా డ్యాన్స్ చేస్తుండగా, వెనుక నుండి వచ్చిన పులి వేగంగా ఆ నెమలిని ఎటాక్ చేస్తుంది. నెమలిపై దాడి చేయడానికి పంజా పంజా విసురుతూ అమాంతంగా ఎగురుతుంది. అంతలోనే నెమలి తన చాకచక్యంతో అమాంతంగా గాల్లోకి ఎగురుతూ చెట్టు కొమ్మ మీద ఎక్కి కూర్చుంటుంది. నెమలి పిల్లలు సైతం తమ ప్రాణాలను కాపాడుకోవడానికి పులి ఉన్న ప్రదేశం నుండి తలోదిక్కుక్కు పారిపోతాయి. ఇక చివర్లో నెమలి అందంగా డ్యాన్స్ చేస్తుండటం, మరోవైపు పులి తన బిడ్డలను పాలిస్తున్న దృశ్యాలు ఎంతో అద్భుతంగా కనిపించాయి. వీడియో చూసిన ప్రతి ఒక్కరూ ఆ దృశ్యాలకు ఫిదా అవుతున్నారు.దృశ్యాలకు ఫిదా అవుతున్నారు.

## సూర్యునికి చాలా గురుత్వాకర్షణ శక్తి ఉంది, -అది భూమిని తనవైపు లాగుతుంది



**పల్లె వెలుగు:** భూమి కూడా గురుత్వాకర్షణ (నందిదినపత్రిక ప్రతినిధి) భూమి గురుత్వాకర్షణ శక్తిని కలిగి ఉంది, అది సూర్యుని వ్యతిరేఖ దిశవైపులాగుతుంది. ఈరెండు శక్తులు ఒకదానితో ఒకటి సమతుల్యతలో ఉండటం వలన భూమి సూర్యుని చుట్టూ కక్ష్యలో తిరుగుతుంది. కోణీయ ద్రవ్యరాశి భూమి తనచుట్టూ తిరుగుతున్నప్పుడు, దానికి కోణీయ ద్రవ్యరాశి ఉంటుంది. కోణీయ ద్రవ్యరాశి అనేది ఒక వస్తువు యొక్క భ్రమణాన్ని నిరోధించే లక్షణం. భూమి యొక్క కోణీయ ద్రవ్యరాశి సూర్యుని గురుత్వాకర్షణ శక్తివలన భూమిని లోనికి లాగకుండా నిరోధిస్తుంది. సూర్యునిలోకి భూమి పడకుండా చూసేది ఈరెండు శక్తుల సమతుల్యత. ఈసమతుల్యత చెడితే, భూమి సూర్యునిలోకి పడిపోవచ్చు లేదా అంతరిక్షం లోకి ఎగిరిపోవచ్చు. భూమి గమనాన్ని, వేగాన్ని ప్రభావితం చేసే కారణాలు: సూర్యుని గురుత్వాకర్షణ శక్తి భూమి కక్ష్యను నిర్ణయిస్తుంది. భూమి యొక్క కోణీయ ద్రవ్యరాశి దాని భ్రమణ వేగాన్ని నిర్ణయిస్తుంది. ఇతర గ్రహాల గురుత్వాకర్షణ శక్తి కూడా భూమి కక్ష్య మరియు భ్రమణ వేగాన్ని కొద్దిగా ప్రభావితం చేస్తుంది. భూమి సూర్యుని నుండి విడిపోకుండా చూసేది. సూర్యుని గురుత్వాకర్షణ శక్తి భూమినితనవైపులాగుతుంది. భూమి యొక్క కోణీయ ద్రవ్యరాశి భూమిని సూర్యుని నుండి దూరంగా లాగుతుంది. ఈరెండు శక్తుల సమ తుల్యత భూమిని సూర్యుని నుండి విడిపోకుండా చూస్తుంది. సారాంశం:భూమి సూర్యుని చుట్టూ తిరగడానికి, సూర్యుని లోకి పడకుండా ఉండటానికి గురు త్వాకర్షణ శక్తి మరియు కోణీయ ద్రవ్యరాశి కారణం అవుతాయి. ఈరెండు శక్తుల సమతుల్యత భూమి యొక్క కక్ష్య, భ్రమణ వేగం మరియు సూర్యుని నుండి దూరాన్ని నిర్ణయిస్తుంది. ఈసమతుల్య తను బాగా అర్థం చేసు కోవడానికి ఒక ఉదాహరణ చూద్దాం. ఒక తాడును ఒక చిన్న బంతికి కట్టి, మీ తలపై తిప్పుతూ ఉండండి. తాడు బంతిని మీ వైపు లాగుతుంది, అదే సమయంలో బంతి తిరుగుతున్న వేగం తాడు తెగిపోకుండా దానిని దూరంగా ఉంచుతుంది. సూర్యుడు, భూమి, గురుత్వాకర్షణ శక్తి కూడా ఇలానే పనిచేస్తాయి. సూర్యుని నుండి భూమి విడిపోకుండా ఉండటానికి గురుత్వాకర్షణశక్తి ఎలా సహాయపడుతుందో ఈక్రింది విధంగా వివరించవచ్చు: గురుత్వాకర్షణ శక్తి భూమిని సూర్యుని వైపు లాగుతుంది. ఈశక్తి లేకపోతే, భూమి సూర్యుని నుండి దూరంగా నేరుగా అంతరిక్షంలోకి ఎగిరి పోతుంది. భూమియొక్క భ్రమణం కారణంగా కలిగే కోణీయ ద్రవ్యరాశి భూమిని సూర్యుని నుండి దూరంగా లాగుతుంది. ఈ శక్తి లేకపోతే, భూమి సూర్యునిలోకి పడి పోతుంది. ఈరెండుశక్తులు ఒక దానితో మరొకటి సమతుల్యతలో ఉండటం వలన భూమి సూర్యుని చుట్టూకక్ష్యలో తిరుగుతుంది.

## ఎవరు గుర్తెరగని వ్యక్తి కాదు

### -భారతదేశంలో అందరికీ సుపరిచితులైన పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య.



**పల్లె వెలుగు:** సాధారణంగా చిన్న చిన్న పొగడ్తలకే ఉబ్బి తబ్బిబ్బై పోతాం. చిన్న సన్మానం లభించందంటే చాలు. ఇక చాలురా బాబు ఈజీవితానికి అని చాటింపు వేస్తాం. మరి ఇన్ని చేసే మనం సాక్షాత్తూ రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు పొందిన రామయ్య గురించి ఏం ఊహించుకుంటాం..?తప్పు తప్పు అని ఆయన గురించి ఊహించుకునే స్థాయి మనకు లేదు. ఎందుకంటే మన లాగా ఆయన వచ్చిన దానితో సంతృప్తి చెందలేదు. ఈసమాజం కోసం ఇంకా ఏదో చెయ్యాలనే తపనతో మండుటెండలో, వృద్ధాప్యం కూడా లెక్క చెయకుండా, తాను నాటిన భారీ వృక్షాల నుంచి నేలరాలిన నేరు గానుగ విత్తనాలను మండు టెండలో ఏరుతున్నారు. అప్పటికే 4కేజీల విత్తనాలను సేకరించిన ఆయన వర్షాలు కురిశాక అడవుల్లో చల్లడానికి సిద్ధమవుతున్నారు. ఇది కాదా నిజమైన సమాజసేవ అంటే.! ఇలాంటి సేవ చేసే వారికి అవార్డులు కొలబద్ద కాదు.! సమాజ హితం అనేది వారి నిబద్దత!

# టర్కీని నాశనం చేస్తున్న రాకాసి గుంతలు



**పల్లె వెలుగు:** టర్కీ దేశం ప్రస్తుతం చాలా భయంకరమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఆకాశం నుంచి ఉల్కలు పడి ఏర్పడి నట్లుగా కనిపించే భారీ భారీ గుంతలు ఒక్కసారిగాభూమిని చీల్చుకుంటూ బయటపడు తున్నాయి. ఇవి చిన్నవి కావు. గ్రామాలు, రోడ్లు,పంటపొలాలు అన్న తేడాలేకుండామింగేస్తున్న రాకాసి గుంతలు. దేశ వ్యాప్తంగా ఏకంగా 700కు పైగా సింక్ హెూల్స్ నమోదు అవడం ఇప్పుడు టర్కీ భవిష్యత్తుపై ప్రశ్నార్థకంగా మారింది. ధాన్యాగారంగా పేరొందిన టర్కీ కొన్యా ప్లేన్ ప్రాంతం ఈ సమస్యకు కేంద్రబిందువుగా మారింది. వందల సంఖ్యలో ఏర్పడిన సింక్ హెూల్స్ వ్యవసాయాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. గోధుమల వంటి ప్రధాన పంటలు పండే భూములు కళ్లముందే నేలమట్టం అవుతున్నాయి. ఈపరిస్థితి జాతీయ అత్యవసర స్థాయికి చేరిందంటే పరిస్థితి ఎంత తీవ్రమో అర్థం చేసుకోవచ్చు. డ్రోన్ విజువల్స్‌లో గుండెల్ని కలిచే దృశ్యాలు డ్రోన్ విజువల్స్‌లో కనిపిస్తున్న దృశ్యాలు ఎవరికైనా గుండెను గగుర్పొడిచేలా ఉన్నాయి. భూమి మీద గుండెలకు చిల్లులు పడినట్లు 684 భారీ గుంతలు టర్కీ భూభాగాన్ని చీల్చుకుంటూ ఉన్నాయి. శాస్త్రవేత్తల ప్రకారం దీనికి ప్రధాన కారణాలు తీవ్రమైన కరువు, అలాగే అక్కడి భూముల స్వభావం. ఎక్కువగా కొన్యా బేసిన్ ప్రాంతంలోనే ఈ సింక్ హెూల్స్ కేంద్రీకృతమై ఉన్నాయి. కారణం ఇదే టర్కీలోని చాలా ప్రాంతాల్లో భూమి పొరలు కార్బోనేట్, జిప్సం కలయికతో ఏర్పడ్డాయి. వేల సంవత్సరాల క్రితం ఏర్పడిన సున్నపురాళ్లతో కూడిన ఈనే లలు సహజంగా నీటితో మెల్లగా కరుగుతూ ఉంటాయి. గత కొన్ని దశాబ్దాలుగా భూగర్భ జలాల వినియోగం విపరీతంగా పెరగడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. కింద నుంచి మద్దతు కోల్పోయిన నేలలు ఒక్కసారిగా కూలి పోతూ మీటర్ల లోతుల్లోకి పడిపోతున్నాయి. దాంతో సింక్ హెూల్స్ ఏర్పడు తున్నాయి. ఒకప్పుడు, అంటే 2000 సంవత్సరాలకు ముందు కొన్యా ప్రాంతంలో వేళ్లపై లెక్కపెట్టేంత గుంతలు మాత్రమే ఉండేవట. కానీ గత ఇరవై ఏళ్లలో వీటి సంఖ్య ఊహించని రీతిలో పెరిగి పోయింది. బోరు బావుల ద్వారా భూగర్భ జలాలను అతిగా తోడటం, వర్షాలు తగ్గిపోవడం, కరువు తీవ్రత పెరగడం%ా% ఇవన్నీ కలిసి భూమి అంతర్గత నిర్మాణాన్ని బలహీనపరిచాయి. భూగర్భ జలాల అడుగంటింపు అధికారుల లెక్కల ప్రకారం 1970 తర్వాత కొన్ని ప్రాంతాల్లో భూగర్భజలాలు దాదాపు 60 మీటర్ల లోతుకు తగ్గిపోయాయి. 2021 నుంచి గత పదిహేనేళ్లలో ఎన్నడూ లేనంత తీవ్రమైన కరువు ఏర్పడటంతో పరిస్థితి మరింత చేదుగా మారింది. ఇక ముందు ఇంకా ఎన్ని సింక్ హెూల్స్ ఏర్పడతాయోనన్న భయం ప్రజలను వెంటాడుతోంది. డేంజర్ జోన్‌లో పట్టణాలు, పంటపొలాలు. పెరుగుతున్న సింక్ హెూల్స్ కారణంగా టర్కీలోని అనేక పట్టణాలు ఇప్పుడు డేంజర్ జోన్‌లోకి వెళ్లిపోయాయి. ఎప్పుడు భూమి కూలిపోతుందోనన్న ఆందోళనతో ప్రజలు జీవిస్తూ ఉన్నారు. టర్కీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సంస్థ లెక్కల ప్రకారం కేవలం కొన్యా బేసిన్ లోనే 684 సింక్ హెూల్స్ ఉండటం అత్యంత ఆందోళన కరం. కరప్నార్ జిల్లా నుంచి కరమాన్, అక్సరాయ్ జిల్లాల వరకు ఈ గుంతలు విస్తరించాయి. కొన్ని గుంతలు కనీసం 30 మీటర్ల లోతు ఉండగా, కొన్ని ఇంకా ఎక్కువ లోతుల్లో ఉన్నాయి. ఇవి కళ్లముందే పంటపొలాలను మింగేస్తున్నాయి. భూగర్భ జలాల వినియోగంపై కఠినమైన నియంత్రణలు అమలు చేయకపోతే, బ్రెడ్ బాస్కెట్ గా పేరున్న టర్కీ పూర్తిగా విధ్వంసానికి గురయ్యే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ప్రకృతితో సమతుల్యత అవసరంఅగ్నిసూక్తం మనకు ప్రకృతి శక్తులతో సమతుల్యతగా జీవించాలన్న సందేశాన్ని ఇస్తుంది. టర్కీలోజరుగుతున్న ఈపరిణామాలు ఒక దేశానికే కాదు, ప్రపంచానికే గుణపాఠం. ప్రకృతిని అతిగా దోచుకుంటే చివరకు అదే ప్రకృతి తిరిగి ప్రశ్నిస్తుంది. ఇప్పటికైనా భూగర్భ జలాల సంరక్షణ, సుస్థిర వ్యవసాయం, ప్రకృతి సమతుల్యతపై ప్రపంచం దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అమ్మేవాడికి 'అడవి'..కొనేవాడికి 'హైటెక్ సిటీ'!

### పందిపాడు ఇందిరమ్మ కాలనీలో దళారుల 'డబుల్ గేమ్'

### అక్కడేమీ ఉండదని అమ్మేవాడిని భయపెడుతున్నారు..

### అన్నీ వస్తున్నాయని కొనేవాడిని నమ్మించి ముంచుతున్నారు..

### మధ్యలో దళారుల జేబులు నిండుతున్నాయి.. పేదలు నష్టపోతున్నారు

### కలెక్టర్ గారూ.. ఈ 'మాయ' దందాపై దృష్టి పెట్టండి!

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



నోరు తెరిస్తే అబద్ధం.. అడుగు వేస్తే మోసం.. ఇదీ కర్నూలు సమీపంలోని పందిపాడు ఇందిరమ్మ కాలనీలో నడుస్తున్న దళారుల నయా దందా. పేదవాడికి నీడనివ్వాల్సిన ఇందిరమ్మ ఇళ్లు, ఇప్పుడు దళారుల పాలై, అక్రమార్జనకు అడ్డాగా మారాయి. అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని, ఒకే స్థలం విషయంలో 'రెండు నాల్కల ధోరణి'తో దళారులు చేస్తున్న మోసం ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశమైంది.

దళారుల మాయమాటలు ఇలా.. ఈ అక్రమార్కులు అమ్మేవాడి దగ్గర ఒక మాట, కొనేవాడి దగ్గర మరో మాట మాట్లాడుతూ ఇద్దరినీ బోల్తా కొట్టిస్తున్నారు. స్థలం ఉన్న పేదోడితో: "ఇక్కడ భవిష్యత్తులో ఏమీ రాదు.. ఈ ఏరియా డెవలప్ అయ్యే ఛాన్సే లేదు. ఉన్న రేటుకే ఇచ్చేయండి, లేకపోతే ఆ మాత్రం కూడా రాదు" అని భయపెట్టి, అతి తక్కువ ధరకు పేదల నుంచి స్థలాలు కాజేస్తున్నారు. కొత్తగా కొనేవాడితో: అదే స్థలాన్ని చూపించి.. "ఇక్కడ త్వరలోనే రోడ్లు పడుతున్నాయి, డ్రైనేజీలు వస్తున్నాయి.. రేపు పొద్దున రేట్లు ఆకాశాన్ని తాకుతాయి. ఇప్పుడే కొంటే జాక్ పాట్ కొట్టినట్టే" అని నమ్మబలికి అమాయకుల నుంచి లక్షలు గుంజుతున్నారు.

**అధికారులూ.. నిద్రలేవండి!**


నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల క్రయవిక్రయాలపై ఆంక్షలు ఉన్నప్పటికీ, ఈ దళారులు యథేచ్ఛగా చెలరేగిపోతున్నారు. మధ్యతరగతి ప్రజల కష్టార్జితాన్ని మాయమాటలతో దోచుకుంటున్నారు. అభివృద్ధి పేరు చెప్పి మోసం చేస్తున్న ఈ ముఠాపై జిల్లా కలెక్టర్ తక్షణమే దృష్టి సారించాలి. పందిపాడు ఇందిరమ్మ కాలనీలో జరుగుతున్న ఈ చీకటి వ్యాపారంపై విచారణ జరిపించి, పేదలను మోసం చేస్తున్న దళారుల భరతం పట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవాలు నిషేధం

### జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్

### నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

**భూపాలపల్లి డిసెంబర్ 14 పల్లె వెలుగు ప్రతినిధి:**
పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా, మూడు విడతల పంచాయతీ ఎన్నికల పూర్తి ప్రక్రియ ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో కొనసాగుతుందని జయశంకర్ జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ స్పష్టంగా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల మొదటి, రెండో విడతల ఫలితాలు ప్రకటించినప్పటికీ గెలుపొందిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు,భారీ సభలు,బైక్ ర్యాలీలు,శోభాయాత్రలు,డీజే కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని అన్నారు. మూడు విడతల పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎలాంటి విజయోత్సవ కార్యక్రమాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నంతకాలం ఈ ఆంక్షలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని,నిబంధనలను అతిక్రమించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలిపారు. ఉల్లంఘనలు జరిగినట్లయితే వెంటనే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే ప్రతి పౌరుడు ఎన్నికల నిబంధనలను పాటించాల్సిన బాధ్యత ఉందని, జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజలు,నాయకులు,అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



# బీజేపీ కోసమే ఈసీ




న్యూఢిల్లీ బ్యూరో:

"మేం 'సత్యం'తో నిలబడతాం. మోడీ–ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని అధికారం నుంచి తొలగిస్తాం. అధికారం కోసం వారు 'ఓటు చోరీ'లో మునిగిపోయారు." అని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. తమకు ప్రజాస్వామిక సిద్ధాంతాలపై నమ్మకం ఉందని, సత్యం గెలవడానికి సమయం పట్టినా, అంతిమ విజయం మాత్రం సత్యానిదేనని అన్నారు. తాము సత్యాహింసలతో పనిచే స్తామని చెప్పారు. ఆదివారంనాడిక్కడ రాంలీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'ఓటు చోర్ గద్దీ ఛోడ్' మెగా ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ ఎన్నికల సంఘంపై తీవ్ర విమర్శలు చేశారు. కేంద్ర ఎన్నికల కమిషన్ బీజేపీ కోసం పని చేస్తోందని విమర్శించారు.

మోడీ, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించడానికి సత్యం, అహింసతో పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పేర్లను ప్రస్తావించి వారు బీజేపీ కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు. ఈసీ అనేది దేశం కోసమని, మోడీకి పరిమితం కాదని, ఈ విషయం గుర్తించాలని సూచించారు. ఎన్నికల సమయంలో బీజేపీ ఓటర్లకు రూ.10,000 బదిలీ చేసినా, ఈసీ వారిపై ఎటువంటి చర్యా తీసుకోలేదన్నారు. ఎన్నికల సంఘానికి ఇమ్యూనిటీ కల్పిస్తూ ప్రధాని మోడీ కొత్త చట్టాన్ని తెచ్చారని, భవిష్యత్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చట్టాన్ని మార్చి, అవసరమైతే ఎన్నికల కమిషనర్లపై చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ప్రజాస్వామ్య విలువలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ కలిసి పనిచేస్తున్నాయని విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ శాంతియుత, ప్రజాస్వామ పంథాలోనే పోరాటం సాగిస్తుందన్నారు. ప్రపంచం సత్యం వైపు చూడదని, అధికారం వైపు చూస్తుందని, అధికారం ఉన్నవాడినే గౌరవిస్తుందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చెబుతున్నారని రాహుల్ విమర్శించారు. ఇది మోహన్ భగవత్ ఆలోచన అని, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతమని తెలిపారు. ప్రపంచంలోని ప్రతి మతం సత్యమే ప్రధానమని చెబుతుందన్నారు. సత్యానికి అర్థమే లేదని, అధికారమే కీలకమని మోహన్ భగవత్ అంటున్నారని విమర్శించారు. 'సత్యాన్ని ఆచరిస్తూ, సత్యానికి అంటిపెట్టుకుని ఉంటే మోడీని, అమిత్ షాను, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని ఇండియా నుంచి తొలగించవచ్చని ఈ సభా వేదిక నుంచి తెలియజేస్తున్నాను' అని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు.

అధికారం నుంచి తొలగించాలి: ఖర్గే

'ఓటు చోరీ' చేసేవారు 'ద్రోహులు' అని, ఓటు హక్కును, రాజ్యాంగాన్ని కాపాడటానికి వారిని అధికారం నుంచి తొలగించాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. కాంగ్రెస్ భావజాలాన్ని ఐక్యంగా బలోపేతం చేయడం భారతీయులందరి కర్తవ్యమని, పార్టీ మాత్రమే దేశాన్ని రక్షించగలదని చెప్పారు. ఆర్ఎస్ఎస్ భావజాలం దేశాన్ని అంతం చేస్తుందని ఆయన ఆరోపించారు. "బీజేపీ వాళ్లు గద్దార్ (ద్రోహులు). ఆ పార్టీ నాయకులు నాటకాలాడుతున్నారు. 'పార్లమెంటు సమావేశాల తర్వాత రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్తున్నారా?' అని కొంతమంది బీజేపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. పార్లమెంట్ సమావేశాల సమయంలో ప్రధాని మోడీ ఎప్పుడూ సమావేశాలకు హాజరుకారు. విదేశాలకు వెళతారు. ఓటు చోరీ చేసిన తర్వాత వారందరూ అధికారంలో కూర్చున్నారు. ఈ ద్రోహులను అధికారం నుంచి తొలగించాల్సి ఉంది" అని ఆయన అన్నారు.

దేశంలో నిష్పాక్షిక ఎన్నికలు జరగడం లేదు : ప్రియాంక

దేశంలో ఎన్నికలు నిష్పాక్షికంగా నిర్వహించడం లేదని, ప్రక్రియ ప్రతి దశను ఇప్పుడు అనుమానం చుట్టుముట్టిందని ప్రియాంక గాంధీ అన్నారు. ప్రజల ఓటు హక్కును హరించడానికి వారు ఎలా 'కుట్ర' చేశారో ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య నిబంధనలను క్రమబద్ధంగా క్షీణింపజేస్తున్నారని ఆరోపించారు. "మన స్వరం ప్రధానమంత్రి నివాసానికి చేరుకోవాలి. మీ ఓటు సమాజ మార్పులో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అర్థం చేసుకోవడం చాలా ఆవశ్యం. రాజ్యాంగం మీకు ఓటు హక్కును ఇచ్చింది" అని ఆమె చెప్పారు. ప్రభుత్వ ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేయాలని రాజ్యాంగ సంస్థలు ఒత్తిడి తెస్తున్నాయని ఆరోపించారు.

ఎన్నికల సమయంలో జరిగిన ఉల్లంఘనలను ఈసీ పట్టించుకోలేదని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో రూ. 10,000 చెల్లించడం 'ఓటు చోరీ' కాదా?' అని ఆమె ప్రశ్నించారు. ముఖ్యంగా బీహార్‌లో ఎన్నికల పరాజయాలతో నిరాశ చెందవద్దని పార్టీ కార్యకర్తలను కోరారు. న్యాయమైన ఎన్నికల్లో పోరాడాలని నేను వారిని (బీజేపీ) సవాలు చేస్తున్నానన్నారు. ప్రధాని మోడీ ప్రజల ఆత్మవిశ్వాసం కోల్పోయారని, తప్పు చేశారు కాబట్టే పార్లమెంటులో తాము మాట్లాడుతుంటే చూడలేకపోతున్నారని విమర్శించారు. ఓట్ల రక్షణ, రాజ్యాంగ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తాము పోరాడుతామని ఈ సందర్భంగా ప్రియాంక అన్నారు.

మోడీ, అమిత్ షాది ఆర్ఎస్ఎస్ భావజాలం అందుకే సర్‌ను తెరపైకి తెచ్చారు ఇప్పుడు ఓటు, ఆ తర్వాత ఆధార్, రేషన్ కార్డు : సీఎం రేవంత్ రెడ్డి

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) పేరుతో తొలుత ఓటు, ఆ తరువాత ఆధార్, రేషన్ కార్డు కేంద్రంలోని బీజేపీ సర్కార్ తొలగిస్తుందని తెలంగాణ సీఎం ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. "రాజ్యాంగ రచన సమయంలో దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, పేదలకు ఓటు హక్కు విషయమై చర్చిస్తున్నప్పుడు ఆర్ఎస్ఎస్, గోల్వాల్కర్ ఈ వర్గాలకు ఓటు హక్కు ఇవ్వొద్దన్నారు. కానీ.. మహాత్మా గాంధీ, అంబేద్కర్ పేదలకు ఓటు హక్కు కల్పించి దేశంలో ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం ఇచ్చారు" అని గుర్తుచేశారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో మోడీ, అమిత్ షా ప్రభుత్వం ఏర్పాటు చేశారని, తర్వాత సర్ పేరుతో దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, పేదల ఓట్లు తొలగించే పనిలో పడ్డారని విమర్శించారు. ఈ సమస్య ఎన్నికలదో.. కాంగ్రెస్ పార్టీదో కాదని, దేశానిదన్నారు. ఇందుకు వ్యతిరేకంగా చేసే పోరాటంలో కలిసి సాగేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు.

హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు మాట్లాడుతూ బీజేపీ ఓట్ల దొంగతనం చేసి ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంతో ప్రజాస్వామ్యాన్ని, ప్రజల ఓట్ల శక్తిని బలహీనపరుస్తోందని విమర్శించారు. కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ మాట్లాడుతూ ప్రతి పౌరుడి హక్కును కాపాడటానికి "ఓటు చోరీ"కి వ్యతిరేకంగా పోరాడుతామని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత సచిన్ పైలట్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం సంస్థలను ఖాళీ చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల వ్యవస్థ నిష్పాక్షికంగా పనిచేసేలా, దేశ ప్రజాస్వామ్యం ఆదర్శప్రాయంగా ఉండేలా చూసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ, హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపేంద్ర హుడా, లోక్‌సభ ఉపనేత గౌరవ్ గొగోరు, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సీడబ్ల్యూసీ సభ్యులు, పీసీసీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మతవిద్వేషాన్ని నిర్మూలిద్దాం

ప్రజల ఐక్యతను బలోపేతం చేద్దాం
తమిళనాడులో 9 రోజులు..300 కి.మీ
సీపీఐ(ఎం) పాదయాత్ర ప్రారంభం

మయిలాడుతురై : మతతత్వానికి వ్యతిరేకంగా..రాష్ట్ర హక్కుల కోసం తమిళనాడులో సీపీఐ(ఎం) పాదయాత్రను ప్రారంభించింది. తొమ్మిది రోజుల పాటు 300 కిలోమీటర్ల జరిగే ఈ పాదయాత్ర తరంబాడి తాలూకాలోని తిల్లాయడిలో ఆదివారం ఉత్సాహంగా ప్రారంభమైంది. 'మత విద్వేషాన్ని నిర్మూలిద్దాం : ప్రజల ఐక్యతను బలోపేతం చేద్దాం : రాష్ట్ర హక్కులను కాపాడుకుందాం' అని ఈ సందర్భంగా సీపీఐ(ఎం) కార్యకర్తలు నినాదాలు చేశారు. గ్రామంలోని వల్లియమ్మాళ్ మెమోరియల్ వద్ద మహాత్మా గాంధీ, థిల్లయాడి వల్లియమ్మాళ్





విగ్రహాలకు సీపీఐ(ఎం) నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించిన తరువాత పార్టీ జిల్లా విభాగం ఈ పాదయాత్రను ప్రారంభించింది. పాదయాత్ర లక్ష్యాలను వివరించడానికి తిల్లయాడి మండపం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు పార్టీ యూనియన్ కార్యదర్శి ఎ రవిచంద్రన్ అధ్యక్షత వహించారు. ఈ సభలో తమిళనాడు సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.శామ్యూల్‌రాజ్, జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసన్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎవి సింగరవేలన్ ప్రసంగించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా యూనియన్ కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు, పార్టీ సభ్యులు, మద్దతుదారులు పాల్గొన్నారు. బాణసంచా కాల్చడం, కార్యకర్తల నినాదాల మధ్య కె.శామ్యూల్ రాజ్ ఎర్ర జెండాను ఎగురవేసి పాదయాత్రను ప్రారంభించారు. తొలిరోజున తిల్లయాడి నది ఒడ్డు, తిరువిడైకళి, కొంగరాయన్ మండ పం, ఎరవంచెరి, తిరువిలైయట్టం, అరుంబాక్కం, పనం గుడి, నల్లడై గూండా సాగి ఇలుప్పూర్ వద్ద బహిరంగ సభతో తొలిరోజు పాదయాత్ర ముగిసింది.

# ఎగుమతుల్లో దక్షిణాది ముందడుగు


పుంజుకుంటున్న తమిళనాడు, తెలంగాణ
వెనుకబడిన గుజరాత్, మహారాష్ట్ర

న్యూఢిల్లీ : దేశం నుంచి జరుగుతున్న ఎగుమతుల్లో నయా ట్రెండ్ కన్పిస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో తమిళనాడు, తెలంగాణ నుంచి గణనీయంగా ఎగుమతులు జరిగాయి. అదే సమయంలో ఉత్తరాదిలోని గుజరాత్, మహారాష్ట్ర నుంచి ఎగుమతులు పడిపోయాయి. అయినప్పటికీ ఇప్పటికీ గుజరాత్ నుంచే అధిక ఎగుమతులు జరుగుతుండడం గమనార్హం. ఎగుమతి విలువలో తమిళనాడు 19.6 శాతం, తెలంగాణ 36.3 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నాయి. సంప్రదాయపరంగా చూస్తే మహారాష్ట్ర, గుజరాత్ నుంచి ఎక్కువగా ఎగుమతులు జరుగుతుంటాయి. అయితే గత ఆర్థిక సంవత్సరంలో గుజరాత్ ఎగుమతుల విలువ 13.4 శాతం, మహారాష్ట్ర ఎగుమతుల విలువ రెండు శాతం పడిపోయింది.
మొత్తంగా చూస్తే ఇప్పటికీ ఎగుమతుల్లో గుజరాత్‌దే అగ్రస్థానం. ఆర్బీఐ డేటా ప్రకారం గత ఆర్థిక సంవత్సరంలో ఆ రాష్ట్రం నుంచి 116.3 బిలియన్ డాలర్ల విలువ కలిగిన ఎగుమతులు జరిగాయి. అయితే 2023-24లో జరిగిన 134.4 బిలియన్ డాలర్ల విలువ కలిగిన ఎగుమతులతో పోలిస్తే ఇది 18 బిలియన్ డాలర్లు తక్కువ. తమిళనాడు నుంచి 2023-24లో 43.6 బిలియన్ డాలర్ల విలువ కలిగిన ఎగుమతులు జరగ్గా గత ఏడాది ఏకంగా 52.1 బిలియన్ డాలర్ల విలువ కలిగిన ఎగుమతులు జరిగాయి. అంటే ఎగుమతుల విలువలో 17.6 శాతం వృద్ధి కన్పించింది. 2021-22లో ఆ రాష్ట్రం నుంచి 26.15 బిలియన్ డాలర్ల విలువ కలిగిన ఎగుమతులు జరగ్గా అవి క్రమేపీ

ఎగుమతుల్లో ముందంజలో ఉన్న మొదటి 5 రాష్ట్రాలు (బిలియన్ డాలర్లలో)




ఎగుమతుల్లో వెనుకబడి ఉన్న మొదటి 5 రాష్ట్రాలు (బిలియన్ డాలర్లలో)




పెరుగుతూ వస్తున్నాయి.
గడచిన ఐదు సంవత్సరాల కాలంలో తమిళనాడు నుంచి జరిగిన ఎగుమతుల విలువ దాదాపు రెట్టింపు అయింది. తమిళనాడు నుంచి ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఇంజినీరింగ్ వస్తువుల ఎగుమతులు నిలకడగా పెరుగుతున్నాయి. మరో దక్షిణాది రాష్ట్రమైన తెలంగాణ విషయానికి వస్తే 2023-24లో జరిగిన ఎగుమతుల విలువ 14 బిలియన్ డాలర్లు. అది గత ఆర్థిక సంవత్సరంలో 19.1 బిలియన్ డాలర్లకు%%అంటే 36.3 శాతం పెరిగింది. 2020-21లో జరిగిన ఎగుమతుల విలువ 8.7 బిలియన్ డాలర్లతో పోలిస్తే ఇది రెట్టింపు కంటే ఎక్కువే. సంప్రదాయ ఇంజినీరింగ్ వస్తువులకు తెలంగాణ హబ్‌గా కొనసాగుతుండగా తమిళనాడులో ఎలక్ట్రానిక్ వస్తువులకు సంబంధించిన కొత్త పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయి. ఎగుమతుల విషయానికి వస్తే తమిళనాడు, తెలంగాణ, కర్నాటక, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ మంచి పురోగతి సాధిస్తున్నాయి.
2023-24లో ఆంధ్రప్రదేశ్ ఎగుమతుల విలువ 19.8 బిలియన్ డాలర్లు ఉండగా గత సంవత్సరం అది 20.8 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇదే కాలంలో కర్నాటక ఎగుమతులు విలువ కూడా 26.6 బిలియన్ డాలర్ల నుంచి 30.5 బిలియన్ డాలర్లకు చేరింది. కొన్ని దక్షిణాది రాష్ట్రాలు ఎగుమతుల విషయంలో మంచి పురోగతి సాధిస్తుంటే సంప్రదాయకంగా ఎగుమతులకు ప్రసిద్ధి చెందిన గుజరాత్, మహారాష్ట్ర వెనుకబడి పోతున్నాయి. 2023-24తో పోలిస్తే గత ఆర్థిక సంవత్సరంలో ఎగుమతుల విలువ గణనీయంగా పడిపోయిన రాష్ట్రాల్లో గుజరాత్, హర్యానా, ఢిల్లీ, పంజాబ్, ఉన్నాయి. పెట్రోకెమికల్స్, రత్నాలు-ఆభరణాలు, వస్త్ర పరిశ్రమకు ప్రసిద్ధి చెందిన గుజరాత్‌లో 2023-24లో కూడా ఎగుమతుల విలువ తగ్గింది. ఎగుమతులకు పేరెన్నికగన్న మహారాష్ట్రలోనూ అదే పరిస్థితి. అంతర్జాతీయ చమురు మార్కెట్లలో నెలకొన్న అస్తవ్యస్థ పరిస్థితుల కారణంగా గుజరాత్ నుంచి, ఇతర రాష్ట్రాలతో పోటీపడలేక మహారాష్ట్ర నుంచి ఎగుమతులు తగ్గుతున్నాయని నిపుణులు తెలిపారు.

# ప్రణవ్ అదానీకి క్లీన్‌చిట్

న్యూఢిల్లీ : భారత స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ).. అదానీ గ్రూప్‌నకు చెందిన ప్రణవ్ అదానీపై ఉన్న ఇన్‌సైడర్ ట్రేడింగ్ ఆరోపణలను కొట్టివేసింది. ఇందుకు ఎలాంటి ఆధారాలూ లేవని తేల్చింది. ఈ మేరకు ఆయనతో పాటు ఇతరులపై కొనసాగుతున్న విచారణను ముగిస్తున్నట్టు సెబీ ఉత్తర్వులు జారీ చేసింది. సెబీ తన స్వతంత్రత విషయంలో ఇప్పటికే తీవ్ర విమర్శలను ఎదుర్కొంటున్న విషయం విదితమే. ఇలాంటి తరుణంలో సెబీ తాజా నిర్ణయం సర్వత్రా పలు సందేహాలను కలిగిస్తున్నది.

కేసు నేపథ్యం?

2021లో అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఏజెల్).. యూఎస్‌కు చెందిన ఎస్‌బీ ఎనర్జీ హౌల్డింగ్స్‌ను కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్న విషయం స్టాక్ మార్కెట్‌లో కీలకమైన సమాచారం (యూపీఎస్‌ఐ)గా పరిగణించబడింది. ఈ సమాచారం పబ్లిక్‌కు తెలియకముందే కొందరు వ్యక్తులు షేర్లలో ట్రేడింగ్ చేసి లాభాలు పొందారనే అనుమానంతో సెబీ విచారణ ప్రారంభించింది. ప్రణవ్ అదానీ.. ఈ డీల్‌కు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని తన సన్నిహితులకు తెలియజేశారనీ,




ఆ సమాచారం ఆధారంగా కొందరు వ్యక్తులు అదానీ గ్రీన్ ఎనర్జీ షేర్లను కొనుగోలు చేసి లాభాలు పొందారని ఈ కేసుకు సంబంధించిన ఆరోపణలు.

అయితే ఈ కేసులో సెబీ సుదీర్ఘ విచారణ చేపట్టింది. ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారాలూ లేవని సెబీ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నది. ఆరోపణలకు కేంద్రంగా ఉన్న ఫోన్ కాల్స్, సంభాషణల్లో ఇన్‌సైడర్ సమాచార మార్పిడి జరిగినట్టు తేలలేదని వివరించింది. ఆ సమయంలో డీల్‌కు సంబంధించిన వివరాలు ఇప్పటికే మీడియా కథనాల ద్వారా పబ్లిక్ డొమైన్‌లోకి వచ్చాయనీ, అందువల్ల వాటిని యూపీఎస్‌ఐగా పరిగణించలేమని సెబీ అభిప్రాయపడింది. ఈ నిర్ణయంతో ప్రణవ్ అదానీతో పాటు ఇతరులపై విధించాల్సిన జరిమానాలు, శిక్షల ప్రశ్న ఉత్పన్నం కాలేదు. కేసును పూర్తిగా ముగిస్తూ సెబీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పు అదానీ గ్రూప్‌పై ఉన్న ఇన్‌సైడర్ ట్రేడింగ్ అనుమానాలకు తాత్కాలికంగా ముగింపు పలికినట్టయ్యిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu
RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com